

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవసరం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 195 • పేజీలు : 8 • ఆదివారం 7 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00 | Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati




సిబిఐకి అనుమతిపై కోర్టులో

## కవిత సవాల్

- ఈ నెల 10 వరకు సమయం ఇచ్చినట్లు వెల్లడించిన కోర్టు

7లో



భారత్ ఎన్నికల్లో

## చైనా జోక్యం

- ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉంది
- మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన

7లో




భానుడి

## భగభగలు

- వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: వాతావరణ శాఖ

7లో



ప్రజలు ఆశించిన

## అభివృద్ధి జరగలేదు

- ఇళ్ల స్థలాల పేరుతో వైకాపా నేతలు రూ. వందల కోట్లు దోచేశారు
- పురందేశ్వరి ఆరోపణ

7లో



# నేను ఎప్పుడూ పేదల పక్షమే



- అబద్ధాలు, మోసం, కుట్రలన్నీ కలిపితే చంద్రబాబు
- 14 ఏళ్ల కాలంలో ఒక్క మంచి పనయినా చేశారా
- మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే రకం బాబు
- పేదల పక్షాన మంచి చేస్తున్న నాకు.. చెడుకు మధ్య పోటీ
- హామీలు నెరవేర్చిన వారిని ఆశీర్వదించండి

**నెల్లూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):**అబద్ధాలు, మోసం, కుట్రలన్నీ కలిపితే చంద్రబాబు అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఇది మంచికి, మోసానికి మధ్య జరుగుతున్న మిగతా 7లో



# భవిష్యత్తు కోసమే పొత్తు

- కేంద్రంలో మళ్లీ ఎన్డీఏదే అధికారం
- ఏప్రిల్ నుండే 4 వేలు పెన్షన్లు..
- పల్నాడు సభలో చంద్రబాబు

**పల్నాడు, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీతో కలిసి ముందుకెళ్తున్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీని సీఎం జగన్ భ్రష్టు మిగతా 7లో



# జనజాతర వేదికగా హామీలు

- రైతులకు మొండి చేయి చూపిన మోడీ
- స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు
- ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ
- గత సిఎం కెసిఆర్ అధికార దుర్వినియోగంపై విమర్శలు
- మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని అకాంక్ష
- తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):**నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు మిగతా 7లో



# బిజెపితోనే నవ భారత నిర్మాణం

- మేము ప్రతిష్టాత్మక రామమందిరం నిర్మించాం
- కాంగ్రెస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది
- ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి కూడా రాలేదు
- అజ్మీర్ సభలో ప్రధాని మోడీ విమర్శలు

7లో

# దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు




- 370 సీట్ల లక్ష్యం కోసం విపక్షాలకు బెదిరింపులు
- రాజ్యాంగాన్ని మార్చేందుకు మోడీ కుట్రలు
- జైపూర్ ఎన్నికల ప్రచారంలో సోనియా విమర్శలు

7లో



# ఉగ్రవాదులను భారత్ విడిచిపెట్టదు

- భారత్ శక్తిని పాకిస్థాన్ అర్థం చేసుకుంటుంది
- యూకే మీడియా కథనంపై
- రాజానాథ్ సింగ్ ఫైర్

**దిల్లీ:** పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల మిస్టరీ మరణాల వెనుక భారత్ హస్తం ఉందంటూ యూకే మీడియా రాసిన కథనంపై రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ తీవ్రంగా స్పందించారు. దేశ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే మిగతా 7లో

# పేదలకు అండగా వైసిపి

- చంద్రబాబు ఎస్టేట్‌కు పవన్ జనరల్ మేనేజర్: ముద్రగడ సెటైర్లు
- యువగళం పాదయాత్ర ఎవరికోసం
- చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఎక్కడ ఉన్నావు పవన్?
- కాపు నేతల ఆత్మీయ సమ్మేళనంలో ముద్రగడ పద్మనాభం

7లో





# హత్య రాజకీయాలను ఎండగట్టాలి

- హత్యకేసు నిందితుడికి టిక్కెట్ ఎలా ఇస్తారు
- బిజెపి దగా చేస్తున్నా ఎందుకు పట్టుకుని వేలాడుతున్నారు
- బాబాయి హత్య విషయంలో ఎందుకు మౌనం
- సీబీఐ విచారణ ఎందుకు వద్దన్నారో చెప్పాలి
- ముస్లింలను మోసం చేసిన జగన్, చంద్రబాబు
- కడప ప్రచారంలో పిసిసి చీఫ్ షర్మిల

7లో

# ఏపీని అప్పుల్లో ముంచారు

- అధికారంలోకి రాగానే ఉద్యోగుల బకాయిలు చెల్లిస్తాం
- టిడిపి ప్రభుత్వంలో సకాలంలో జీతాలు చెల్లించాం
- ఎక్కడైతే అభివృద్ధి ఆగిందో అక్కడి నుంచే ప్రారంభిస్తాం
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

**అమరావతి.ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):** సీఎం జగన్ ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకొని ఏపీని నట్టేట ముంచారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. తాడేపల్లిలో పూజిత అపార్టుమెంట్ వాసులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెదేపా-జనసేన కూటమి అధికారంలోకి రాగానే మిగతా 7లో



# షర్మిల ఓ పెయిడ్ ఆర్టిస్ట్



- ఆమె తెలంగాణ నుంచి ఎందుకు మాయం అయ్యారు
- షర్మిల చాలా సంజాయిషీలు ఇవ్వాల్సి ఉంది
- రావణుడిలా వేషాలు మార్చి వస్తున్నారు
- ఓటమి భయంతోనే పొత్తులకు సిద్ధం
- జనసేన, బిజెపిల్లోనూ బాబు మనుషులకే టిక్కెట్లు
- ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు

**అమరావతి, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):**పీసీసీ చీఫ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పెయిడ్ ఆర్టిస్టుగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అభివర్ణించారు. తాడేపల్లిలోని వైసీపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ.. కడప లోక్‌సభ బరిలోకి దిగిన షర్మిల తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డనని.. వైఎస్ అవినాష్ రెడ్డి వివేకాను చంపిన వ్యక్తి అని.. ఎవరికి ఓటు వేయాలో ఆలోచించాలని ప్రజల్ని కోరుతున్నారు. హంతకుల ప్రభుత్వం పోవాలంటే సీఎం జగన్‌ను ఓడించాలని మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# బలమైన విపక్షం కూడా అవసరమే!

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా...ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీని ఇచ్చేలా కనపడడం లేదు. ఎందుకంటే నితీశ్ మళ్లీ ఎన్డీఏ గూటికి చేరగా, మమతా బెనర్జీ సైలెంట్‌గా ఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లారు. లా చెప్పుకుంటూ పోతే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆకర్శణీయమైన మేనిఫెస్టోను ప్రకటించింది. దీనిపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. అయితే ప్రధాన సమస్యలను చర్చించడంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కూడా విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహిం చలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీ ఆగడాలను అడ్డుకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నా యి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజానికి సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీ ఆడింది ఆటగా సాగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తాము మరింత బలపడ్డామని, 400 సీట్లు సునాయాసంగా గెలుస్తామన్న ధీమా మోడీకి ఏర్పడింది. దీంతో మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనిం చవచ్చు. బిజెపి అగ్రనేతలకు, దానిని సమర్థిస్తున్న ఆర్ఎస్ఎస్ నేతలకు కూడా ఇదే ధీమా ఏర్పడింది. పెట్రోలియం ధరలు ఎడాపెడా పెంచడం ఇందుకు సంకేతం. అయితే మోదీ నుంచి ఇంకా ఎటువంటి కీలక నిర్ణయాలు వెలువడ నున్నాయా అని భయపడవలసి వస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తు న్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. మోడీకి కూడా విపక్షాలు అంటే అలుసుగా మారింది. దేశం గురించి గొప్పలు చెప్పుకుం టున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శిం చడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. ఈ క్రమంలో దేశంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి, మద్దతుధరలకు సంబంధించి స్పష్టమైన విధానా లు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సమస్య లను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావర ణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది. అలాగే నిలదీ యకపోవడం వల్ల విపక్షాలు బలహీనంగా మారనున్నాయి. కాంగ్రెస్ ఈ అవకాశాలన్నీ వినియోగించు కోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. ఈ సమస్యలన్నీ ఎన్నికల ముందు చర్చించాల్సి ఉంది. అనేకానేక సమస్యలను ప్రస్తావించాల్సి ఉంది. విపక్షాలు కనీసం తమ ఎన్నికల ఎజెండాలో వీటిని పెట్టాలి. ప్రజలైనా ఆలోచన చేస్తారు. అప్పుడైన కొంత మేర అధికార బిజెపిలో కదలిక వస్తుందేమో చూడాలి.

# విద్యుత్ వ్యాపారాన్ని వ్యతిరేకించిన తాతారావు

## ఏప్రిల్ 7...నార్ల తాతారావు వర్ధంతి

భారత దేశ విద్యుత్ రంగానికి నార్ల తాతారావు చేసిన సేవలు చిరస్మరణీయాలు. విద్యుత్ కేంద్రాల డిజైన్లు మార్చడంలో ఆయన చూపిన ప్రతిభ మార్గదర్శకం అయింది. వివిధ పదవులు నిర్వహించి విద్యుత్ ఉత్పాదన సామర్థ్య పెంపుకు విశేష కృషి చేశారు.నార్ల తాతారావు ప్రఖ్యాత భారత విద్యుత్తు రంగ నిపుణుడు, పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు బోర్డు మాజీ ఛైర్మన్.నార్ల తాతారావు కృష్ణా జిల్లా కౌతవరం గ్రామంలో 1917 మార్చి 8వ తేదీన జన్మించారు. కౌతవరం లోనే ప్రాథమిక విద్య నభ్యసించారు. బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం నుండి 1941లో ఇంజినీరింగ్ పట్టా పొందారు. అమెరికా లోని ఇల్లినాయిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎం.ఎస్ డిగ్రీ చదివిన తాతారావు మొదట టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలో ఉద్యోగిగా జీవితము ప్రారంభించారు. పిదప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు సంస్థ (ఏపీఎస్ఈబీ) డివిజనల్ ఇంజినీరుగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టారు. తర్వాత మధ్యప్రదేశ్ విద్యుత్తు బోర్డులో పనిచేసిన కాలంలో దేశం లోనే ఆ సంస్థను అగ్రగామిగా నిలిపారు. థర్మల్ విద్యుత్తు కేంద్రాల డిజైన్లను మార్చడం ద్వారా ఈ రంగంలో పెద్ద విప్లవమే తీసుకొచ్చారు. ఆ తర్వాత ఆ డిజైన్లు దేశాని కంతటికీ ఆదర్శమయ్యాయి. 1974 నుంచి 1988



వరకూ 14 ఏళ్లపాటు ఏపీఎస్ఈబీ ఛైర్మన్ గా పని చేసారు. విద్యుత్తు రంగానికి విశిష్ట సేవలందించి నందుకు గాను 1983లో కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది.నాగార్జున సాగర్, శ్రీశైలం, దిగువ సీలేరులలో విద్యుత్ ఉత్పాదక సామర్థ్యము పెంచడంలో ప్రముఖ పాత్ర వహించారు.రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వడాన్ని నార్ల తాతారావు గట్టిగా సమర్థించారు. పేదలకు తక్కువ ధరకే విద్యుత్తు అందజేయాలనేది ఆయన లక్ష్యం. విద్యుత్తుతో వ్యాపారం చేయవద్దనేది ఆయన నినాదం.నార్ల తాతారావు 2007 ఏప్రిల్ 7న హైదరాబాద్ నగరంలో గుండెపోటుతో మరణించారు. ప్రముఖ పాత్రికేయుడు నార్ల వెంకటేశ్వరరావు తాతారావుకు సోదరులు.మధ్య ప్రదేశ్ విద్యుత్ శాఖ, డివిజనల్ ఇంజినీర్ గాబీ విద్యుత్ బోర్డు, మధ్య ప్రదేశ్, కార్యదర్శి గాబీ మధ్య ప్రదేశ్ విద్యుత్ శాఖ, ఛీఫ్ ఇంజినీర్ గాబీ మధ్య ప్రదేశ్ విద్యుత్ శాఖ, ఛైర్మన్ గాబీ కేంద్ర ప్రభుత్వ జల విద్యుత్ కమిషన్, సభ్యుడుగాబీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లుకమిటీ, ఛైర్మన్ గాబీ ఎనర్జీ రీసర్చ్ శాఖ, భారత శాస్త్ర సాంకేతిక పరిశోధక పరిషత్, ఛైర్మన్ గాబీ కేంద్రీయ జల విద్యుత్ సమితి, అధ్యక్షుడుగాబీ భారత అల్యూమినియమ్ కంపెనీ, డైరెక్టర్ గాబీ బంగ్లాదేశ్ పవర్ డెవలప్ అడ్వైజర్‌గా, తదితర పదవులు నిర్వహించారు. ఓమ్ ప్రకాశ్ భాసిన్ పురస్కారము, పద్మ శ్రీ 1983 బీ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అసోసియేషన్, అమెరికా,గౌరవ సభ్యుడుబీ భారత రత్న, శ్రీ విశ్వేశ్వరయ్య అవార్డు 1985 ఆయన అందుకున్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

# శతాధిక గ్రంథకర్త గడియారం వెంకట శేషశాస్త్రి

పరాయి పాలనను నిరసించారు. స్వాతంత్ర్య కాంక్షను రేకెత్తించారు. అందుకవసరమైన గ్రంథాలను ప్రజలకందించారు. ఆధునికాంధ్ర కవుల్లో ప్రముఖునిగా నిలిచారు గడియారం వెంకట శేషశాస్త్రి.గడియారం వెంకట శేషశాస్త్రి 1894 ఏప్రిల్ 7న జన్మించారు. తల్లి నరసమాంబ, తండ్రి రామయ్య. కడప జిల్లా, జమ్మలమడక తాలూకా, నెమళ్ళదిన్నె గ్రామం వీరి జన్మస్థలం. ప్రాథమిక విద్యను నెమళ్ళదిన్నెలోనే పూర్తి చేసి, ఆపై చదువులకు ప్రొద్దుటూరుకు చేరారు. అక్కడ రూపావతారం శేషశాస్త్రి శిష్యరికం ప్రారంభించారు. వారి వద్ద తర్క, వ్యాకరణ శాస్త్రాలు వంటబట్టించుకున్నారు. షడ్దర్శన వాసుదేవావధానుల వద్ద జాతక, ముహూర్త, వాస్తు శాస్త్రాలను ఔపోసన పట్టారు. ప్రొద్దుటూరులోని శ్రీకన్యకా పరమేశ్వరీ సంస్కృత పాఠశాలలో అధ్యాపకునిగా చేరి ఉద్యోగ జీవితం ప్రారంభించారు. 1932 నాటికి అనిబిసెంట్ మునిసిపల్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా నియమితులయ్యారు. అదే కాలంలో 'బ్రహ్మానందిని' అనే సాహిత్య మాసపత్రిక వెలువడుతుండేది. దానికి సంపాదకత్వం వహించి పండిత, పామరులను రంజింపజేసేలా ఆ పత్రికను వెలువరించేవారు.రూపావతారం శాస్త్రి వద్ద తర్క, వ్యాకరణ, సాహిత్య శాస్త్రాలు ఔపోసన పట్టిన వెంకట శేషశాస్త్రి, దుర్భాక రాజశేఖర శాస్త్రి వద్ద అవధాన విద్యలు అభ్యసించారు. అష్టావధానం, శతావధానాలలో ఆరితేరారు. 'గోవర్ధన సప్తశీలి', 'ఉత్తర రామాయణం' సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. 'పుష్పబాణ విలాపం', 'వస్తుజాత్రి', 'మల్లికామారుతం', 'శ్రీనాథ కవితా సామ్రాజ్యం', 'రఘునాథీయం', 'వాల్మీకి హృదయ నిష్క్రమణం' లాంటి గ్రంథాలు రచించారు. నన్నయ భారతం, పోతన భాగవతం వలె గడియారం వెంకట శేషశాస్త్రికి అపార కీర్తినార్జించి పెట్టిన గ్రంథం 'శివభారతం'. ఇవే కాకుండా వీరు 'శరన్నవరాత్రి', 'వర్ణావళి', 'అష్టావధాన సారం', 'విశ్వనాథ నాయకుడు', 'శ్రీనాథుని కవితా విమర్శనం' లాంటి సంస్కృత కావ్యాలను రచించటంతో ఆగకుండా ముద్రించి మరీ ప్రజలకు పంచారు. ఇవే కాక 'కావ్యశిల్ప విమర్శనం', 'రామాయణం' లాంటి పద్య కావ్యములు అముద్రితంగా మిగిలిపోయాయట. వీరి రచనలు శతాధికాలని వారి సన్నిహితులు వివరిస్తారు. వీటిలో స్వంత రచనలే కాక అనువాదాలైన పద్య కావ్యాలు, గద్య కావ్యాలు కూడా వున్నట్లు చెపుతారు.పరాయి పాలనను నిరసిస్తూ, సామ్రాజ్య కాంక్ష రేకెత్తిస్తూ, అణువణువునా దేశభక్తిని రంగరించి పోస్తూ రచించిన మహాకావ్యం "శ్రీ శివభారతం". భరతమాత పరాయిపాలనలో మగ్గిపోతూ, కళావిహీనమైన తరుణంలో అరుణోదయంగా వెలసిన మహాకావ్యము. మాతృభాష విముక్తికి మార్గదర్శిగా పంచకావ్యాల సరసన నిలబడిందీ శ్రీ శివభారతం. 1943లోనే 8 అశ్వాసముల ఉద్గ్రంథంగా శివభారతం వెలువడి, వెలుగులు నింపింది. గడియారం వెంకట శేషశాస్త్రిని ఆధునికాంధ్ర కవుల్లో ప్రముఖునిగా నిలిపింది. స్వంత రచనలు మాత్రమే కాక, దుర్భాక శతావధానితో కలిసి కొన్ని కావ్య నాటకాలు కూడా రచించారు.గడియారం వెంకట శేషశాస్త్రి లెక్కకు మించిన సన్మానాలు, సత్కారాలు అందుకున్నారు. 'కవధాని పంచానన' అనే బిరుదునిచ్చి సత్కవులు ప్రశంసించారట. ప్రొద్దుటూరులోని రాయల సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో వేలాది సాహిత్య ప్రసంగాలు చేశారు. గోదావరి తీరంలోని రాజమహేంద్రవరం (రాజమండ్రి)లో శ్రీపాద, తల్లావఝుల వారి ఎదుట గజారోహణ సత్కారం అందుకున్నారు. 1945లో అనంతపురంలోని 'హిందూపురం లలిత కళా పరిషత్' వారు గండపెండేరం, సువర్ణ కంకణం అందించి సత్కరించారు. 1948లో మద్రాసు ప్రభుత్వం దశాబ్ద కాలపు ఉత్తమ సాహిత్య గ్రంథంగా శ్రీ శివభారతాన్ని ఉత్తమ గ్రంథంగా ఎంపిక చేసి సత్కరించింది. 1967లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాహిత్య అకాడమీ పురస్కారం ఆ గ్రంథానికి లభించింది. 1974లో మరాఠా మందిర్ వారు శివాజీ త్రిశత జయంత్యోత్సవాల్లో భాగంగా బంగారు పతకం బహూకరించారు. 1976లో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వెంకట శేషశాస్త్రిని గౌరవ డాక్టరేటుతో



సత్కరించింది.1959 నుంచి 1966 వరకూ శాసనమండలి సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1969 నుండి 1973 వరకూ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షునిగా కొనసాగారు. 'కవితానంద', 'కవిసింహ', 'అవధాన పంచానన' అనే బిరుదులు కూడా అందుకున్నారు. వెంకట శేషశాస్త్రిగారి పద్య రచనను ఒక మహనీయుడు ఈ విధంగా అభివర్ణించాడు. వీరి పద్య రచన 'రాయలసీమ పంట, ఒక తేనె కాలువతో సమానం, బంగారు తీగవలె సాగింది' అని ప్రశంసించారు. రస ఘటికలతో, లుకజీ – జీజయాల సంభాషణలతో దక్కనులో బహమనీ రాజ్యములు పరిపాలనా పరిస్థితులను వివరించిన 'శివాజీ' గ్రంథాన్ని అందించిన గడియారం వెంకట శేషశాస్త్రి 1988 సెప్టెంబరు 20న మృతి చెందారు.

**దాసరి ఆళ్వారస్వామి**

# అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్!

## వైజాగ్ నించి హైదరాబాద్ వెళ్ళడానికి ట్రైనెక్కుతాం...

తుని దాటిందగ్గర్నుంచి పచ్చకార్పెట్ కప్పినట్టున్న పొలాల మధ్యలోంచి.. అన్నవరం,పిఠాపురం,సామర్లకోటలాటి స్టేషన్లు దాటుకుంటూ 4 గంటల జర్నీ తర్వాత రాజమండ్రి స్టేషనొస్తుంది.. "అప్పుడే రాజమండ్రి వొచ్చేశామా..." అంటారెవరో–అటుపక్క సీట్లో కూర్చున్న పెద్దాయన.. "ఆ.. అవునండీ!" అని సమాధాన మిస్తాడు పూతరేకులు అమ్ముకోడానికి వచ్చిన బక్కపలచని కుర్రాడు.. అప్పుడు మొదలవ్వద్ది అందరిలో ఒకలాంటి హడావిడి. అయిదు నిముషాలాగి తిరిగి ట్రైన్ స్టార్టవ్వగానే...రిజర్వేషన్ దొరక్క గుమ్మం దగ్గర మెట్ల దగ్గర కూర్చునోళ్లు ఎందుకైనా మంచిదని లోపలికి వచ్చేస్తారు.. కుర్రోల్లాంటోళ్లు వాళ్ళు చేసుకుంటున్న చాటింగులా పేసి మెల్లగా గుమ్మం దగ్గర జేరతారు. పెద్దోళ్ళులాంటోళ్ళు వాళ్ళ వెనకాల నిలబడతారు.అప్పటిదాకా ఒక సౌండుతో ఊగుతూ వచ్చిన రైలు అప్పట్నుంచి మరో సౌండు తో దడదడలాడుతూ లోపలకూర్చునోళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుంది.ట్రైనంతా నిశ్శబ్దమైపోద్ది. అన్ని తలలు కిటికీలవైపు తిరుగుతాయి.సీట్లో కూర్చున్న లేడీస్ నిద్రపోతున్న పిల్లల్ని లేపి మరీ కిటికీలోంచి చూపిస్తారు. అదే "అదిగో చూడు.. గోదావరి.. గోదావరి.. బ్రిడ్జదిగో..ఎంత పెద్దదో చూడు.. ఇదిగో, విండోలోంచి డబ్బులెయ్యి.."అని .. కనుచూపు మేరంతా నిండుకుండలా ప్రవహిస్తున్న గోదావరి నదిని కంపార్ట్ మెంట్ కిటికీలోంచే సర్దుకుని చూపిస్తూ తనివితీరాముర్సిపోతారు. ట్రైను బ్రిడ్జిమీద నడిచిన ఆ ఐదు నిముషాలు గుమ్మం దగ్గర నిల్చునోళ్లల్లో రకరకాల ఆలోచనలు. కోట్లాదిమంది కడుపు నింపుతున్న గోదావరి మాతని కళ్లారా ఆస్వాదించి, కడుపు నిండా గోదారి గాలి పీల్చి, వీలైనన్ని సెల్ఫీలు తీస్కుని, ఘనంగా వెనక్కొచ్చి సీట్లలో కూర్చుని, కుర్రోళ్ళు డీపీలు మార్చుకున్నాక తృప్తిగా డిన్నర్ పార్సెల్ విప్పుతారు... ఏగోదావరి రివర్ అని.ఆల్మోస్ట్ రాజమండ్రికి ట్రైన్లో వచ్చే అందరికీ ఎదురయ్యే అనుభవమే ఇది! ఫ్లయిట్లో వచ్చినా.., ట్రైనెక్కి వచ్చినా.., బస్సెక్కి వచ్చినా గోదావరినదిని, దాని చుట్టూ పులుముకున్న పచ్చదనాన్ని ఆస్వాదించకుండా ఉండటం కష్టం.. ! ఆ పచ్చదనం చూసినోళ్లు .... "గోదారోళ్ళెంత అదృష్టవంతుల్రా" అని కుళ్ళుకుంటారు.. ! చరిత్ర తెల్సినోళ్లు మాత్రం మనసులో కాటన్ దొరగారికి దణ్ణమెట్టుకుంటారు. ఇవేమి తెలీని కుర్రోళ్ళు మాత్రం సెల్ఫీలు తీసుకుంటారు అలాంటి అపురూపాన్ని అందంగా అందించిన మహానుభావుడి పుట్టిన రోజు 15-5-1803...! ఆయనే సర్ ఆర్థర్ కాటన్ ఇప్పుడు ఆంధ్రుల ధాన్యాగారంగా పేరున్న



గోదావరి జిల్లాల్లో ఒకప్పుడు కరువొస్తే ఆకలిచావులతోను, వర్షాలొస్తే పోటెత్తే వరదలతోనూ అపార ప్రాణ నష్టం మిగులుస్తూ ఆఖరికి పసిపిల్లల్ని కూడా అమ్ముకునే స్థాయిలో కరువు తాండవించేదంట.. ! ఎందుకంటే, ఎక్కడో నాసిక్‌లో పుట్టి అందర్నీ పలకరిస్తూ..., ఎవరెవరి భారాల్నో బాధ్యతగా మోసుకుంటూ 1600 కి.మీ. పాటు ప్రవహించొచ్చిన గోదారమ్మ పాపి కొండల మధ్యలో రెండు తాడి చెట్లంత లోతుండే ఉగ్రగోదావరిగా రూపాంతరం చెంది, అదే స్పీడ్‌తో అంతర్వేది దగ్గర ఆవేశంగా సముద్రంతో మమేకమయ్యేది తప్పించి ఏరకంగానూ ఆవృథాజలాలు ఉపయోగపడేవి కావంట..!అలాంటి ప్రాంతానికి, విధినిర్వహణలో భాగంగా ఇంగ్లాండునించి వచ్చి,నర మానవుడు నడవటానికి కూడా ఆలోచించ లేని ఏరియాల్లో గుర్రంమీద కలతిరుగుతూ, ఆనకట్ట కట్టాల్సిన అవసరం గురించి రిపోర్ట్ తయారు చేసేయడమే కాకుండా ఆ ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ఎన్నో అష్టకష్టాలు పడ్డాడంట ఈ పుణ్యాత్ముడు..! "ఒక్కరోజు సముద్రంలో కలుస్తు న్న గోదావరి ప్రవాహం, సంవత్సరమంతా మనలండన్లో ప్రవహి స్తున్నథేమ్స్ నదితో సమానం" అని అప్పటి బ్రిటిష్ –ఇండియా ప్రభుత్వంతో పోట్లాడి ఒప్పించిన మహాత్ముడు.. !ఎన్నోసార్లు ఎన్నో కమీషన్ల ముందు నించుని, పెర్ఫెక్ట్ ఇర్రిగేషన్‌ప్లానింగుతో, సరిగ్గా నాలుగేళ్లలో,మూడున్నర కిలోమీటర్ల పొడవుతో, 175 గేట్ల తో ధవళేశ్వరం బేరేజ్ అనే అన్నపూర్ణని ఆరోగ్యం పాడుజేసుకుని మరీ నిర్మించి "నా పేరు జెప్పుకోకుండానే కడుపు నింపుకుని పండగ జేసుకొండొరేయ్!" అని అక్షయపాత్రలా దానమిచ్చేసేడు.ఈ డీటెయిల్స్ అన్ని ధవళేశ్వరంలో ఉన్న కాటన్ మ్యూజియంకి వెళ్తే చూడొచ్చు.. ఆరోజుల్లో ఆయన ప్లానింగు, వాడిన టెక్నాలజీచూసి ఆశ్చర్యపోతాం!ఇదంతా జరిగి అక్షరాలా నూట అరవై అయిదు సంవత్సరాలు పైనే ఔతోంది. కానీ, ఇప్పటికీ మీరెవరైనా మా గోదారి సైడొస్తే ఈయన గురించి చెప్తూ "కాటన్ దొరగారు" అంటాం తప్పించి "కాటన్" అని ఏకవచనం కూడా వాడమండీ.. .! బ్రాహ్మణులు ప్రతి రోజూ అర్ఘ్యం వదిలేటప్పుడే కాదు..గోదావరి కి పుష్కరాలొచ్చినప్పుడు. కొంతమందైతే కాటన్ దొరగారికి ... తర్పణాలు కూడా వొదుల్తారు.. ! అదీ.. ఆయనగారంటే మావాళ్ళ కున్న అభిమానం.. !కాటన్ గార్ని తలచుకోగానే కళ్ళముందు మెదిలేది గుర్రం మీద ఠీవిగా కూర్చున్న ఆయన నిండైన విగ్రహం.. ! ఆయన పేరుకు ముందు ఉండాల్సిన "అపరభగీరథుడు" అన్న బిరుదు.. !అయితే దీని గురించే నాదొక కంప్లైంట్ ఉంది..పితృదేవ తలకు సద్గతులు కల్పించడానికి గంగమ్మ తల్లిని భూమ్మీ దకి రప్పించిన భగీరధుడుతో పోల్చడం కంటే, తన జటాజూటాల్లో బంధించి పవిత్ర గంగాజలాలు ఎటు పడితే అటు ప్రవహించకుండా సరైన తీరులో కిందకి వొదిలిపెట్టి భూమాతకి, గంగామాతకి కూడా ఉపశమనం కలిగించిన పరమశివుడితో పోల్చడం కరెక్టని నా అభిప్రాయం.. ! అఖండ గోదావరి మాతకి ధవళేశ్వరం దగ్గర ఆనక ట్ట కట్టి గౌతమి, వశిష్ట అనే రెండు అందమైన కన్య గోదావరులుగా మార్చి తూర్పుగోదావరికొకటి, పశ్చిమ గోదావరికోటి ఇచ్చి పెళ్లిళ్లు చేసి, పచ్చని భూములతో పాటు సిరిసంపదల పుట్టుకకు కార ణమైనోడు దేవుడు కాక ఇంకేమవుతాడు?? ఏదైనా పని పూర్తి చెయ్యడానికి... "మీ బాధ్యతంటేమీ బాధ్యతని" దెబ్బలాడు కుంటున్న మనమే ఎన్ను కున్న ప్రభుత్వాలకంటే.. రెండొందల ఏళ్ళ ముందే ...మనతో ఏం సంబంధం లేకపోయినా వృధాగా పోతున్న గోదావరినిడెల్టాలుగా..తెలుగురాష్ట్రాలకి ధాన్యాగారాలుగామార్చి, ఎన్నో కడుపులు నిండటానికి కారణ మైనదేవుడి నిపరమ శివుడితో పోల్చడంలో తప్పేంలేదని నాఅభిప్రాయం..

**ఎస్.రమేష్ (సీనియర్ జర్నలిస్ట్)**

# అన్నమయ్య గొప్ప సామాజికవేత్త

**- ఆచార్య భూమన కుసుమకుమారి**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**తిరుమల, ఏప్రిల్ 6, ఆంధ్రపత్రిక :** భగవంతుని దృష్టిలో మనుషులందరూ సమానమేనని తన సంకీర్తనల ద్వారా చాటి చెప్పిన శ్రీ తాళ్లపాక అన్నమయ్య గొప్ప సామాజికవేత్త అని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ విసి ఆచార్య భూమన కుసుమకుమారి చెప్పారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతి ఉత్సవాలు శనివారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య కుసుమకుమారి "అన్నమయ్య సామాజికత" అనే అంశంపై ఉపన్యసించారు. 600 సంవత్సరాల క్రితం అప్పటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా అన్నమయ్య గళం విప్పారని చెప్పారు. పలు సంకీర్తనల్లో ఆనాటి గ్రామీణ పరిస్థితులు, పాడి పంటలు, సాగునీరు, కుటుంబ సంబం ధాలు తదితర అంశాలను తెలియజేశారని అన్నారు. మహి ళలకు సమాన అవకాశాలు ఉండాలని నొక్కి చెప్పారని తెలిపారు. అత్యంత సంస్కారవంతంగా శృంగార సంకీర్తనలు రచించి భక్తి భావాన్ని వ్యాప్తి చేశారని తెలియజేశారు. అనంతపురం జిల్లా బ్రహ్మసము ద్రంకు చెందిన ఉపన్యాసకులు డా.సౌజన్య "అన్నమయ్య నైతికత " అనే అంశంపై ఉపన్యసించారు. ఆనాటి సామాజిక పరిస్థితుల్లో అన్ని వృత్తుల వారు సమానమేనని, రాజు పేద తేడాలు ఉండకూడదని, అందరికీ శ్రీహరే అంతరాత్మ అని అన్నమయ్య శ్రీవేంకటేశ్వరస్వామి వారిని కేంద్రంగా చేసుకుని సంకీర్తనలు రచించి వ్యాప్తి చేశారని చెప్పారు. ఆశ్రమధర్మాల్లో గృహస్థాశ్రమ గొప్పదనాన్ని సంకీర్తన ద్వారా తెలియజేశారన్నారు. ఈ విషయాలను సాధారణ ప్రజలకు సైతం అర్థమయ్యేలా అన్నమయ్య సంకీర్తనలు రచించారన్నారు. శ్రీవారిపై భక్తి ద్వారా అన్నమయ్య సంపూర్ణ మానవజీవనాన్ని చవిచూశారని వివరించారు. అనంతరం నెల్లూరు క్లాసికల్ తెలుగు సెంటర్ పరిశోదకులు డాక్టర్ లోకేశ్వరి " వెంగమాంబపై అన్నమ య్య ప్రభావం " అనే అంశంపై ప్రసంగిస్తూ, వెంగమాంబ సాహి త్యంపై అన్నమయ్య ప్రభావం మెండుగా ఉందన్నారు. ఇద్దరి సంకీర్తనలు జానపద శైలిలో, సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా ఉంటాయని తెలియజేశారు. శ్రీవారి ఆలయంలో ఏకాంత సేవలో అన్నమయ్య లాలిపాటను వెంగమాంబ ముత్యాల హారతిని ప్రవేశపె ట్టారని చెప్పారు. సాయంత్రం 6 గంటలకు విశాఖపట్నంకు చెందిన హరిత సిస్టర్స్ మరియు గ్రంధి సాయికృతి బృందం సంగీత సభ, రాత్రి 7 గంటలకు హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి తిరుమల బృం దం గాత్ర సంగీత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఉదయం 9 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు మధు సూధనరావు బృందం సంగీత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, పుర ప్రజలు పాల్గొన్నారు.

### వైసిపి నుండి కాంగ్రెస్‌లో చేరిన
## బిసి నాయకుడు లక్ష్మీప్రసన్న కుమార్



**బంగారుపాళ్యం-ఏప్రిల్ 6(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యంకు చెందిన రాజకీయ కుటుంబా నికి చెందిన జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిబి లక్ష్మీప్ర సన్న కుమార్ వైసీపీని వీడి శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. లక్ష్మీప్రసన్న కుమార్ ను వైఎస్ షర్మిల కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ దేశాన్ని,రాష్ట్రాన్ని అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.

## పత్తికొండలో తీవ్ర నీటి ఎద్దడి



**పత్తికొండ, ఏప్రిల్ 6, (ఆంధ్ర పత్రిక) :** కర్నూలు జిల్లా పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో నీటి ఎద్దడి ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ప్రజాప్రతినిధులు, అధికా రులు ఎన్నికల హడావిడిలో పడగా, నీటి కొరత నివారిం చేందుకు, చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు ఎవరూ చేపట్టకపోవటంతో నీటి ఎద్దడి సమస్య తీవ్ర రూపం దాల్చింది. నియోజకవర్గంలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, వెల్దుర్తి, క్రిష్ణగిరి, మండలాల్లోని ప్రజలు నీటి కోసం వ్యవసాయ బావుల వద్దకు దూర ప్రాంతాలకు పోయి నీళ్లు తెచ్చుకో వాల్సిన దుస్థితి ఏర్పడింది. వేసవి రాకముందే బోరింగ్ పంపులను మరమ్మతులు చేసి సిద్ధం చేయాల్సిన అధికారులు పట్టించు కోవటంతో పలు గ్రామాల్లో బోర్లు మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో నీటి సమస్య మరింత జటిలంగా మారింది. ఇప్పటికే కూడా కొన్ని ప్రాంతాల్లో బోరింగులు రిపేర్లకు నోచుకోలేదు. కొన్ని గ్రామాలలో ప్రజలకు నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తున్నారు. అయినా మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. తుగ్గలి మండలం కడమకుంట్ల గ్రామ పంచాయతీ సలహాదారుడు సుల్తాన్ భాష గ్రామస్థుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని బోరింగులను మరమ్మతులు చేయించాలని ప్రజల కోరుకుంటున్నారు. నీటి లభ్యత లేని చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**నందికొట్కూరు, ఏప్రిల్6, ఆంధ్ర పత్రిక :** పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా కార్యదర్శి గూడూరు రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు,సంబరాలు జరుపు కున్నారు, ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి గూడరు రవి కుమార్ రెడ్డి. మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ హయాంలో దేశం అన్ని విధాల అభివృద్ధి చెందిందని, ప్రపంచ దేశాలు కూడా ఇండియా వైపే చూస్తున్నాయని అన్నారు, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కావాలంటే బిజెపి ప్రభుత్వం అధికారం లోకి రావాలని, దీనికి అందరూ కలిసికట్టుగా కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు, ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ కన్వీనర్ బెస్త సురేష్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, జల్లు మధు, బీజేవైఎం మండల అధ్యక్షులు, ఎంబీ రాంబాబు నాయుడు, పట్టణ కార్యదర్శిలు, కురువ నాగేంద్ర, శివకుమార్, రాజేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం



**తిరుమల, ఏప్రిల్ 6, ఆంధ్రపత్రిక :** పూణేకు చెందిన బిగాస్ ఆటోమొబైల్స్ ఎండి హేమంత్ కాంద్రా, ఉపాధ్యక్షుడు సెట్టితో కలిసి శనివారం టీటీడీకి రూ. 1.50 లక్షల విలువైన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందజేశారు. శ్రీవారి ఆలయం ఎదుట పూజలు నిర్వహించి ద్విచక్రవాహనం తాళాలను టీటీడీ రిసెప్షన్ డెప్యూటీ ఇఓ హరీంద్రనాథ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.జె.పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గూడూరు, ఏప్రిల్ 6, ఆంధ్ర పత్రిక:** బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గూడూరుపట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకురాలు శాంతారెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని మరలా నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బి. జె.పి తోనే దేశాభివృద్ధి అని పేర్కొన్నారు.అలాగే గూడూరు నియోజకవర్గ బిజెపి జనసేన, టీడీపి కూటమి అభ్యర్థి సునీల్ కుమార్, తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి ,ఆరికట్ల బాలకృష్ణ నాయుడు ,విశ్వనాథ్ ,మనోజ్ కుమార్ ,ప్రకాష్ నాయుడు, సంజీవ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతున్న కార్తీక్‌ను
## పరామర్శించిన టీడీపీ నాయకులు



**హిందూపురం, ఏప్రిల్ 6 (ఆంధ్ర పత్రిక) :** ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పదవితో పాటు వైసిపి పార్టీకి రాజీనామా చేయడంతో హిందూపురం పట్టణంలో కార్తీక్ అనే వీరాభిమాని బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న అదే పార్టీకి చెందిన కొంతమంది యువకులు కార్తీక్ పై దాడి చేసి చితకబాదారు. కాళ్లతో తన్నుతూ చెప్పులతో దాడి చేసిన వీడియో సోషల్ మీడియా లో తెగ వైరల్ అవుతుంది. వైసీపీలో కార్యకర్తగా ఉంటూ తమ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ రాజీనామా చేస్తే నువ్వు సంబరాలు చేసుకుంటావా అంటూ కోపంతో అదే పార్టీకి చెందిన యువకులు కార్తీక్ పై విచక్షణ రహితంగా దాడి చేసి కొట్టారు. ప్రస్తుతం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో కార్తీక్ చికిత్స పొందుతు న్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, రఘువేంద్ర, చంద్రమోహన్ లు కార్తీక్ ని పరామర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో 25వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కార్తీక్ పోటీ చేసి ఓడిపోయారు. అయినప్పటికీ అప్పట్లో మహమ్మద్ ఇక్బాల్ కార్తీక్ కు వార్డ్ ఇంచార్జ్ పదవి కట్టబెట్టారు. అప్పటి నుండి కార్తీక్ ఎమ్మెల్సీ ఇక్బాల్ కు వీరాభిమానిగా మారిపోయారు. బాదితుడి ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీస్ స్టేషన్లో దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారు.

## పూతలపట్టులో అధికార వైసిపికి షాక్



**బంగారుపాళ్యం-ఏప్రిల్ 6(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అయినటువంటి ఎంఎస్ బాబు వైసిపిని వీడి కడప జిల్లా పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో చేరారు.వైఎస్ షర్మిల ఎమ్మెల్యే ఎంఎస్ బాబును కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కొద్దిరోజులకు ముందు వైసిపి టికెట్టు ఇవ్వలేదని జిల్లాలో దళితులకు మాత్రం మళ్ళీ టికెట్ ఇవ్వకుండా ఒక వర్గానికి మాత్రం టికెట్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పటి నుండి అసంతృప్తితో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండి శనివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.కాంగ్రెస్ అభ్యర్థిగా పూతలపట్టు నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని నియోజకవర్గంలో ప్రజలు అనుకొనుచున్నారు.

### ఘనంగా కొండేపాటి గంగా ప్రసాద్
## జన్మదిన వేడుకలు



**గూడూరు, ఏప్రిల్ 6, ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు గంగా ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ సేవాగుణం మంచితనం కలిగిన గంగ ప్రసాద్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం అని తెలిపారు. గంగా ప్రసాద్ లాంటి వారి వల్ల మాలాంటి యువ నాయకులు ఎందరో వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు వెంకటేశ్వరరాజు బిల్లు చెంచురామయ్య శ్రీనివాసులు శివకుమార్ శివ ప్రసాద్ గౌడ్ మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .అనంతరం మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కొండేపాటి గంగా ప్రసాద్ ఇంటికి వెళ్ళి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

### వైస్సార్సీపీ అభ్యర్థుల గెలుపు కోసం
## అందరం కలిసికట్టుగా పని చేస్తాం..



**హిందూపురం, ఏప్రిల్ 6 (ఆంధ్ర పత్రిక) :** వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపికా వేణు రెడ్డిని, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను వైసిపి నాయకురాలు మధుమతి రెడ్డిని మునిసిపల్ పరిధిలోని 13వ వార్డు సడ్లపల్లి వైస్సార్సీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సడ్లపల్లి వైస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ మా గ్రామంలో గ్రూపులకు ఎటువంటి తావు లేకుండా త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో మన వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం అందరం కలిసికట్టుగా కష్టపడి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శబరీష్ రెడ్డి, బాబు రెడ్డి, రఘునాథ్ రెడ్డి, కరొళ్ల తిమ్మా రెడ్డి, గోపాల్ రెడ్డి, కురుబ శ్రీనాథ్, సాయి కుమార్, అశ్వర్థ రెడ్డి, సగర మారుతీ, రామాంజినేయులు, విజయ్ కుమార్, నరేష్, కొత్తింటి వెంకటేష్ రెడ్డి, మారుతీ, చాకలి మల్లి, అబూబకర్, కుమార్ గుంటూరు, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన
## గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి,ఏప్రిల్6(ఆంధ్రపత్రిక):** మాజీ ముఖ్యమంత్రి,రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి పార్టీల అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఆయన ఒక రాజకీయ మేధావి అని,తాను ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు.అటువంటి సమర్థత గల నాయకుడిని రాజంపేట పార్లమెంటు ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థిగా నియమించడం గెలుపునకు సంకేతమన్నారు.త్వరలో ఏపీలో జరగబోవు శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల అభ్యర్థులు విజయభేరి మోగిస్తారని,తద్వారా ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయ డం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు నాగరాజు రెడ్డి,గిర్రాజు ప్రదీప్ రాజు,అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదాన కార్యక్రమం



**గూడూరు, ఏప్రిల్ 6, ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణంలోని పివిసి పార్క్ ఎదురుగా సిద్దయ్య గౌడ్ మనవడు పృథ్వి పుట్టినరోజు సందర్భంగా గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు గౌడ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య గౌడ్ ,చిరంజీవి, మురళి, అనిల్ ,సాయి లక్ష్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మత మందిరాల్లో బివి ప్రార్థనలు



**ఎమ్మిగనూరు, ఏఫ్రిల్ 6 (ఆంధ్ర పత్రిక):** పట్టణంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బివి జయ నాగేశ్వర రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం. మాబు శుభాని దర్గా. ఎంబి యోరుషలేం చర్చి వివిధ సర్వ మత మందిరాల్లో మత గురువులు. పురోహితులు.దైవ సందేశకులు ప్రత్యే క ప్రార్థనలు నిర్వహించారు. ఇక్కడ చేరుకు న్న తెలుగు దేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి బివి జయ నాగేశ్వర రెడ్డి. తోపాటు విచ్చేసిన నాయకులు. కార్యకర్తలు వీరు మొరపెట్టుకున్న వాటిని నేరవేర్చగల వారవని నమ్మకంతో వారి ప్రార్థనలు ఆలకించాలని సర్వమత గురువులు ప్రార్థించి ఆశీర్వదించారు.

## వైసిపి పార్టీ విజయానికి కృషి చేయండి




**గూడూరు, ఏప్రిల్ 6, ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో వైసీపీ నియోజక వర్గ కో ఆర్డినేటర్ చేవూరు విజయమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు పట్టణ సచివాలయ కన్వీనర్ల తో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం చేవూరు విజయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ విజయం కోసం సచివాలయ కన్వీనర్లు అందరూ బాధ్యతగా ఐక్యమత్యంతో బూతు కమిటీలు, గృహ సారథులు స్థానిక నాయకులు తోసమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. అనంతరం పలు సూచనలు సలహాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సచివాలయ జే సి ఎస్ కోఆర్డినేటర్ రాఘవరెడ్డి పట్టణ సచివాలయ కన్వీనర్ కాంద్ర నారాయ ణరెడ్డి దాసరి వెంకటేశ్వర్లు అజీజ్ ఖాన్ జలీల్ బాయ్ విజయ్ కిషోర్ రెడ్డి కనుమూరు సుప్రియ రెడ్డి అన్నం మురళి మల్లికార్జున అల్తాఫ్, వెంకటేశ్వర్లు ,కిషోర్ రెడ్డి బాలినేని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఈ రాక్షస పాలనను అంతం చేసి
## టీడీపీని అధికారంలోకి తీసుకొద్దాం



**మంత్రాలయం, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):** మంత్రాలయం మండలం పరిధిలో ఇంటిం టికి తెలుగుదేశం ప్రచారంలో భాగంగా ఉమ్మడి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘ వేంద్ర రెడ్డి సోదరులు ఎన్.రఘు నాథ్ రెడ్డి చెట్నిహళ్లి లోని ప్రతి ఇంటికి వెళ్ళి బాబు ప్రవేశ పెట్టె పథకాలను అందరికీ వివరిస్తూ మంత్రాల యంలో అరాచకాలు సృష్టిస్తున్న వైసీపీ ప్రభుత్వా న్ని గద్దెదించి, అరాచక పాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ది చెప్పాలని, రామకృష్ణ రెడ్డీ చిన్న కడబూరులో ప్రచారం నిర్వహిస్తూ రాబోయే ఎన్నికలు రాష్ట్ర అభివృద్ధిను దృష్టిలో ఉంచుకొని తమ విలువైన ఓటును సైకిల్ గుర్తు పై వేయాలని అందరిని అందరిస్తున్న అన్న రాఘవేంద్రన్నను గెలిపించుకోవాలని ఎన్. రఘునాథ్ రెడ్డి, రామకృష్ణ రెడ్డీ లుకోరారు. ఈ కార్యక్రమం లో చాపల నగేష్, మేకల మల్లేష్, పూజారి మల్లేష్, బోయగోపాల్, నాగేంద్ర కురువ మల్లేష్, చిన్న నాగన్న భీముడు,కురువ వీరేష్, పూజారి హనుమంతు, హుసేని ఆలం, కౌలిట్లు, టెంపర్, నబి,ఇమ్రాన్ మరియు బీజేపీ జనసేన టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా



**చౌడేపల్లి,ఏప్రిల్06(ఆంధ్రపత్రిక):** చౌడేపల్లికి సంబంధించిన 1 సచివాలయం 2వ సచివాలయం వాలం టీర్లు మూకమ్మడిగా రాజీనామా చేశారు. శనివారం ఈ మేరకు రెండు సచివాలయాల 36 మంది వాలంటీర్లు స్థానిక పరిపాలన భవనంలో ఎంపీడీవో శివప్రసాద్‌కు రాజీనామా పత్రాలను అందించారు. తమ వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు.

### హంస వాహనంపై
## శ్రీ కోదండరాముడి అభయం



**తిరుమల, ఏప్రిల్ 6, ఆంధ్రప్రత్రిక :** తిరుపతి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం రాత్రి 7 గంటల నుండి హంస వాహనంపై శ్రీ రామచంద్ర మూర్తి భక్తులకు అభయమిచ్చారు. గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. భక్తులలో అహంభావం తొలగించి 'దాసోహం' అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామివారు అధిరోహిస్తారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, డెప్యూటీ ఇఓలు గోవింద రాజన్, నాగరత్న, ఏఇఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టర్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల నుంచే రూ.4వేలు పింఛన్

**విజయవాడ, ఏప్రిల్ 6, ఆంధ్ర పత్రిక:** పింఛన్ లబ్ధిదారులకు ఈ నెల నుంచి ప్రతి నెల రూ. 4వేలు ఇవ్వనున్నట్లు గన్నవరం నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ సోదరుడు యార్లగడ్డ సతీష్ తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో శనివారం సాయంత్రం ఆయన తన భార్య లక్ష్మితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి వెంకట్రావ్ చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ను రూ.4వేలకు పెంచడంతోపాటు ఏప్రిల్, మే,జూన్ నెలలకు సంబంధించిన బకాయిని కూడా జులై నెల పించిన్ తోపాటు ఇస్తామని ఈమేరకు టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇవ్వాల్సిన పింఛన్లు ఇవ్వనియ్య కుండా ఈ ప్రభుత్వం అడ్డుకుందని ఆరోపించారు. మరో రెండు నెలల్లో అభివృద్ధి ప్రభుత్వం వస్తుందని తదుపరి ఇంటి వద్దకే



పింఛన్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పరితపిస్తున్న తన సోదరుడు వెంకట్రావ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీ చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. బందరు పార్లమెంటు కూటమి అభ్యర్థి బాలసౌరికి గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తలకోటి శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధు శివరామ ప్రసాద్, ఉపాధ్యక్షులు బొకినాల తిరుపతి రావు, మండల తెలుగు యువత కార్యదర్శి గంప కృష్ణ



శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, దండు సుబ్రహ్మణ్యం రాజు, గ్రామ మహిళా కమిటీ నాయకులు ఆరేపల్లి శాంతి, ఎర్రగుంట నాగ పుష్పలీల, జనసేన నాయకులు శీలం ఉమ, బీజేపీ నాయకులు గోవింద్, సీనియర్ నాయకులు పోలరెడ్డి సాంబిరెడ్డి, కందుల లీలాకృష్ణ, హనుమంత్ రెడ్డి, గుంటక సాంబరెడ్డి, ఎరుకారెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎరుకారెడ్డి కోటిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎనగంటి వెంకటేశ్వర రావు, ఆరెపల్లి పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు



**నందికొట్కూర్, ఏప్రిల్ 6ఆంధ్ర పత్రిక:** సాధారణ ఎన్నికల దృష్ట్యా జిల్లా నందు అక్రమ మద్యం రవాణా పై కఠిన చర్యలు తీసుకొంటున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ కమీషనర్ నాగ మద్దయ్య గారు తెలిపారు. శనివారం ఆయన నందికొట్కూరు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా అక్రమంగా మద్యం నిల్వ చేసే అవకాశం ఉన్న ప్రదేశాలని తనిఖీ చేయాలని, మద్యం అక్రమ రవాణా మార్గాల యందు వాహన తనిఖీలు చేయాలని, పాత నేరస్థుల పై నిఘా ఉంచాలని సూచించారు. అనంతరం కొల్లబావాపురం నందు గల అంతర్ రాష్ట్ర చెక్ పోస్టును సందర్శించారు.చెక్ పోస్టు నందు ప్రతి వాహనము క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఇతర రాష్ట్రాల నుండి మద్యం రవాణాను నిరోదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఇన్స్పెక్టర్ సీతా రామిరెడ్డి, నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్‌ల స్వచ్ఛందంగా రాజీనామాలు

**సోమల, ఏప్రిల్ 6,ఆంధ్రపత్రిక:** సోమల మండలం లోని 50 గృహాలకు ఒక వలంటీర్ ను రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం తో నియామకాలు చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి యొక్క ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిఇంటికి చేర్చబడింది. వీరి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఇతర రాష్ట్రాలకు సైతం మార్గదర్శలుగా వాలాంటిర్ వ్యవస్థను తీసుకొ న్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల సంఘం లోక్‌సభకు ,పార్లమెంట్ కు ఎన్నికల జరుపుతున్నారు. ఈ క్రమంలో ప్రతి పక్షాలు వాలంటీర్ వ్యవస్థపై ఎన్నికల్లో పాల్గొనరాదని ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో నే శనివారం నాడు మండలంలోని సోమల 1 ,అన్నెమ్మ పల్లి 7 అవుల పల్లి 15 ,ఇరికిపెంటలో 3 కందూరులో 11 పెద్ద ఉప్పర పల్లిలో 22 నెల్లిమందలో12 .81.ఉప్పర పల్లిలో5 దిడ్డి వారి పల్లి లో4 వాలంటీర్ లు స్వచ్ఛందంగా తమ వాలంటీర్ పదవికి రాజీనామా చేసి ఆ ధ్రువ పత్రాలను మండల సచివాలయం లో వారి వారి కార్యదర్శికి అందజేశారు. వారు మండల అభివృద్ధి అధికారికి అందజేయగా మండల అభివృద్ధి అధికారి నారాయణ ఆమోదించినట్లుగా విలేకరులకు తెలిపారు.

### కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను
## పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, ఏప్రిల్ 6, ఆంధ్రప్రత్రిక:** సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా కృష్ణ విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం సందర్శించారు. ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు హాళు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా చేస్తున్న ఏర్పాట్లు కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యంగా పోలింగ్ అనంతరం ఆయా నియోజకవర్గాల నుండి ఈవీఎంలు కృష్ణా విశ్వవిద్యాల యంలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రానికి తరలించి, కౌంటింగ్ కేంద్రంలో ఆయా సెగ్మెంట్ల వారీగా కేటాయించిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచే వరకు ఏర్పాటు చేయవలసిన మార్గాలు, రిసెప్షన్ కేంద్రాల ప్రదేశాలు కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సెగ్మెంట్ల వారీగా స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ హాళ్ల ప్రణాళికలు మ్యాపులు పరిశీలించారు. ఈవీఎంలు స్ట్రాంగ్ రూంలో భద్రపరిచే వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు అధికారులకు వివరించారు. డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, బందర్ ఆర్డీవో ఎం వాణి, సర్వే ఏడి మనీషా త్రిపాఠి, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, కృష్ణ విశ్వవిద్యాలయ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న
## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 6, ఆంధ్రప్రత్రిక :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి శనివారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న డాక్టర్ జవహర్ రెడ్డికి జేఈఓ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం జేఈఓ డాక్టర్ జవహర్ రెడ్డికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఇఓ గోవిందరాజన్, విజిఓ బాలి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### కొండపల్లి ఆర్యవైశ్య సంఘం నేతలతో
## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆత్మీయ సమావేశం



**మైలవరం, ఏప్రిల్ 6,(ఆంధ్రపత్రిక):** మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆర్యవైశ్య సంఘం నేతలతో శనివారం కొండపల్లిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఉమ్మడి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్‌ని ఆర్యవైశ్య సంఘం నేతలు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నిజాయితీ, ఆయన మంచి వ్యక్తిత్వం నచ్చి ఆయనకి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కేపీని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ మహాకూటమి విజయం సాధిస్తుందన్నారు. అందరికీ మంచి రోజులు వస్తాయన్నారు. అభివృద్ధితో కూడిన పేదల సంక్షేమం వల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అమరావతిని సర్వనాశనం చేయ డం వల్ల ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీలో శెట్టిబత్తుల రాజబాబు

**అమలాపురం, ఏప్రిల్ 6, ఆంధ్ర పత్రిక :** వైఎస్సార్ సీపీ నెల్లూరు జిల్లాలో నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా సీఎం జగన్ సమక్షంలో అమలాపురం నియోజకవర్గనికి చెందిన జనసేన నాయకులు భారీ సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెల్లూరు జిల్లా ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సీఎం జగన్ భోజన విరామ సమయంలో జనసేన నేతలను సీఎం జగన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన అమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి శెట్టిబత్తుల రాజబాబు, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనుబాబు, ఎస్సీ డివిజన్ రాష్ట్ర నాయకుడు ఎం.శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సిహెచ్. వెంకటేశ్వరరావు, జనసేన వీరమహిళా నాయకురాలు చెట్టి సుబాషిణి, జనసేన అమలాపురం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కె. చినబాబు, జనసేన పార్టీలోని వివిధ విభాగాలకు చెందిన ఇతర నాయకులు ఎన్నికలకు కొద్ది రోజుల ముందు లాంఛనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు
## జాగ్రత్తగా విధులు నిర్వహించండి
### తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితిసింగ్



**తిరుమల,ఏప్రిల్ 6, ఆంధ్రప్రత్రిక :** సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన నిబంధనల పాటిస్తూ అందరూ కలసికట్టుగా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎం.సి.సి, ఎఫ్.ఎస్.టి, వి.ఎస్.టి., ఈ.ఎస్.టి, బృందాలు, పోలీస్ అధికారులతో కచ్ఛపి ఆడిటోరియంలో కమిషనర్ శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ ఎన్నికల విధులు అందరూ చక్కగా నిర్వహించి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఎన్నికల కమిషనర్ నిబంధనల మేరకు ఇప్పటికే పలు రకాల బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. వారి వారి విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు. ఆయా బృందాల తనిఖీలు నిర్వహించిన రిపోర్ట్‌ను వెంటనే అధికారులకు అందజేయాలని, వీడియోలు స్పష్టంగా తీయాలని అన్నారు. మీరు తనిఖీలు చేసే సమయం లో ప్రూఫ్‌లు ఖచ్చితంగా ఉంచుకోవాలని అన్నారు. ఇప్పటికప్పుడు ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుం దన్నారు. విధుల్లో అజాగ్రత్తగా వ్యవహరిస్తే కటినచర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య,డీ.ఎస్.పి సురేంద్ర రెడ్డి, అర్బన్ తహసీల్దార్ నారాయణ రెడ్డి, సి. ఐ .లు, వివిధ బృందాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గన ఓటమికి కలసికట్టుగా పోరాడుదాం



**డోన్, ఏప్రిల్ 6, ఆంధ్ర పత్రిక:** రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ఓటమికి కలసికట్టుగా పోరాడుదామని టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్ర మంలో భాగంగా మల్యాల, యాపదిన్నె, రామదుర్గం గ్రామాల్లో శనివారం పర్యటిం చారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. డోన్‌లో బుగ్గన చేసింది రాజకీయం కాదని వ్యాపారం విమర్శించారు అభివృద్ధి ముసుగులో కోట్ల రూపాయలను ప్రజాధనాన్ని కొల్లగొట్టారని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే బుగ్గన అక్రమాలపై కారణ జరిపిస్తామని తెలిపారు.అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లను నాయకులను కొనుగోలు చేస్తున్నారని విమర్శిం చారు పోలీసులను అడ్డుపెట్టుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అండగా తాముతామని అన్నారు. బుగ్గన ఇంటికి పోవడం ఖాయమని ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఎంతో అవసరమని, చంద్రబాబు నాయకత్వం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని కోట్ల తెలిపా రు. మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి విజయ దుందుభి మోగించడం ఖాయమని విజయానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట్ల తనయుడు రాఘవేంద్రారెడ్డి, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి,మాజీ ఎంపీపీ టీఇ శేషఫణి గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్, వలసల రామకృష్ణ, దేశం నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, చంద్రపల్లె ఆచారి తో పాటు బీజేపీ,జనసేననాయకులు పాల్గొన్నారు.

# సొమ్ము ప్రభుత్వానిది..సోకు మాత్రం అధికారులది..

**విద్యార్థుల శిక్షణకై వినియోగించాల్సిన కార్లను**

**వ్యక్తిగతంగా వినియోగిస్తున్న వైనం..**

**ఉపాధి మరియు శిక్షణ శాఖలో ఇష్టారాజ్యంగా కార్ల వినియోగం..**

**అడిగేవారు లేకుండా పోయారు..**

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):** ఉపాధి మరియు శిక్షణాశాఖలోని అక్రమాలు, అవినీతి భాగోతాలు, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్లు రూల్స్‌కి వ్యతిరేకంగా డిప్యూటేషన్లు ప్రక్రియ నిర్వహించడం వంటి అనేక అంశాలు ఆలస్యంగా వెలుగుచూస్తున్నాయి. నిన్న, మొన్నటి వరకూ డిప్యూటేషన్లు, అక్రమ పదోన్నతులు, బదిలీ వెలుగుచూడగా నేడు అధికారులు అనధికారికంగా వినియోగిస్తున్న వాహనాలు విషయం బయటపడుతుంది. ఒకవైపు పేపర్‌లెస్ గవర్నమెంట్ అని చెప్పి ప్రతీ కార్యాల యంలోనూ కంప్యూటర్‌లు వినియోగిస్తుంటే ఉపాధి మరియు శిక్షణా సంస్థలో మాత్రం పేపర్లు అవసరం లేకపోయినా స్టేషనరీ కొనుగోలుకు మాత్రం లక్షల్లో వ్యయం చూపిస్తున్నారు. ఐటిఐ విద్యార్థులకు శిక్షణలో భాగంగా మోటారు వెహికిల్ మెకానిక్ అనే ట్రేడ్ (డీజిల్ మెకానిక్ , మోటారు మెకానిక్ కోర్సు) కోసం సదరు ఉపాధి మరియు శిక్షణా సంస్థలు నాలుగు చక్రాల వాహనాలను (కార్లను )కొనుగోలు చేస్తాయి. మోటారు మెకానిక్ విద్యార్థులకు రిపేర్ చేయడానికి వాహనాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలి. అయితే ఈ శాఖలో అధికారులు మాత్రం విద్యార్థులకు కొనుగోలుచేసిని వాహనాలను తమ స్వంత ప్రయోజనాలకు వినియోగిస్తూ దర్జాను ఒలగబొస్తున్నారు. ఇక వాహనాలకు వినియోగించే పెట్రోలు, డీజిల్ ఖర్చులను మిస్‌లీనియస్ ఖర్చులుగా రాస్తున్నారంటే ఈ శాఖలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో తేటతెల్లమవుతుంది. నిరుద్యోగ యువతకు చక్కని వృత్తినైపుణ్యంపై శిక్షణ ఇచ్చి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరించాల్సిన ఉపాధి మరియు శిక్షణా సంస్థలోని ఉన్నతోద్యోగులు మాత్రం తమయొక్క ఉపాధి అవకాశాలు పెంచుకునే దిశగా మారుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధి మరియు శిక్షణలో భాగమైన హెచ్‌వోడిలో ఎంప్లాయిమెంట్ వింగ్ మరియు ట్రయినింగ్ వింగ్ అనే రెండు బ్రాంచీలు ఉన్నాయి. అయితే ఇందులోని ఆఫీసర్స్‌లో ఎంప్లాయిమెంట్ వింగ్ అధికారులను ట్రెనింగ్ వింగ్ అధికారులు చులకనగా చూస్తున్నారు అనే




ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి ఒక ఉదాహరణగా ...డిపార్టుమెంట్ హెచ్‌వోడిలో ఆఫీషియల్ వెహికిల్స్ 5 ఉంటే వీటిలో ఒకటి కూడా ఎంప్లాయిమెంట్ అధికారులకు కేటాయించ లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆ వెహికిల్స్ అన్నీ కూడా ప్రభుత్వ ఐటిఐలోని విద్యార్థులకు ట్రైనింగ్ కోసం కేటాయించినవే..అయితే దీనికి భిన్నంగా విద్యార్థుల ట్రైనింగ్‌ని ప్రక్కన పెట్టి ఆఫీసు అవసరాలకు వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది. ఇక ఐటిఐలో చేరేది నిరుపేదలైన విద్యార్థులు, వారిలో కొందరు మోటారు మోకానిక్‌లో చేరతారు. ఆయా విద్యార్థులు మోటారు వెహికల్ మరమ్మతులు నేర్చుకోవాలంటే ఈ వాహనాలపైనే ప్రయోగాలు చేయాల్సి ఉంటుంది. అయితే అధికారులు ఈ వాహనాలను తమ సొంత వాహనాల మాదిరిగా వినియోగిస్తుంటే ఇక విద్యార్థులు శిక్షణ ఎలా కొనసాగుతుందంటూ కొందరు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అయితే అధికారులు వినియోగించిన వాహనాలకు ఎటువంటి మెయింటెనెన్స్ చేయకపోవడంతో అవి కొద్దిరోజులకే మూలనపడి నిరుపయో గంగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధి మరియు శిక్షణా సంస్థలోని డైరెక్టరేట్ కార్యాలంయలో ఎపి 0 3బిఎల్ 5298 అనే షిఫ్ట్ డిజైర్ వాహనాన్ని ఒక డిప్యూటీ డైరెక్టర్ వినియోగిస్తున్నారు. అలాగే ఇన్నోవా ఎపి 03ఎఎన్ 0428 అనే వాహనాన్ని జాయింట్ డైరెక్టర్ వాడుతున్నట్లు తెలుస్తుంది. టాటా ఆల్ట్రోజ్ ఎపి 39 ఎస్‌కె 1754 అనే వాహనాన్ని విజయవాడలోని ఎంప్లామెంట్ అంట్ ట్రైనింగ్ వింగ్‌లోని కొందరు అధికారులు వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది. ఇంతకు ముందు ఇదే వాహనాన్ని గుంటూరు ఆర్‌డిడి వినియోగించేవారని తెలుస్తుంది. అక్కడకి ఎఫ్‌ఎసిగా వెళ్లిన ఒక అసిస్టెంట్ డైరెక్టర్ మరలా తిరిగి డైరెక్టరేట్‌లోకి వచ్చినప్పటికీ ఆ వాహనాన్ని గుంటూరు ఆర్‌డిడికి హేండ్‌అవర్ చేయకుండా హెచ్ ఆఫీసులోనే కూర్చుని కాకినాడ ఆర్‌డిడిగా ఎఫ్‌ఎసిలో ప్లేస్‌చేయబడ్డారు.

విచిత్రం ఏంటంటే అప్పటికే ఆర్‌డిడి కార్యాలయంలో ఒక అధికారి అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఒక పోస్టులో ఒక అధికారి ఉండగా మరో ఉద్యోగిని అదే చోట పోస్టింగ్ వేయడంపైన కూడా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే కొందరు అధికారులు మాత్రం ప్రభుత్వ వాహనాలను ఉదయం పూట సొంతంగా వినియోగిస్తూ మధ్యాహ్నం తరువాత అద్దె ప్రాతిపదికను కూడా తిప్పుతున్నారని డిపార్టుమెంట్‌లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తంగా ఈ వాహనాలు ఒక్కటి కూడా ఎంప్లాయిమెంట్ వింగ్ ఆఫీసర్స్‌కి కేటాయించకపోవడంపైనా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే సదరు అధికారులు వినియోగించే వాహనాలకు వాడే డీజిల్, పెట్రోల్ ఖర్చులు ఏ బడ్జెట్ నుండి ఏ హెడ్ ఆఫ్ అక్కౌంట్ నుండి మీట్ అవుతున్నారనే విషయం ఆశక్తికరంగా మారింది.




వాస్తవానికి డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ కార్యాలయంలో వెహికిల్స్‌కి సంబంధించిన సమాచారం, అవి ఎక్కడికెక్కడికి ప్రయాణిస్తున్నాయి, ఎవరెవరు వాహనాలను తీసుకెళుతున్నారు, వాటికి అయ్యే పెట్రోల్, డీజిల్ ఖర్చులు వివరాలను, రిపేర్ల వంటి వాటి వివరాలను ఎప్పటికప్పుడు మోనటరింగ్ చేయడానికి ఒక స్టోర్ కీపర్ కంట్రోల్‌ల్లో ఉండాల్సి ఉంది. అది ఒక్క ఉపాధి శిక్షణ సంస్థ అనేది కాకుండా అన్ని ప్రభుత్వ సంస్థల్లోనూ ఈ పద్దతి ఉంటుంది. అయితే డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ కార్యాలయంలో స్టోర్ కీపర్‌గా ఒక అప్పర్ డివిజన్ క్లర్క్ పనిచేయాల్సి ఉంది. అయితే ఇక్కడ మాత్రం ట్రైనింగ్ వింగ్ అధికారులు పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే స్టోర్ కీపర్ పోస్టుని డిప్యూటేషన్‌పై ఒక ట్రయినింగ్ ఆఫీసర్‌ని తీసుకొచ్చినట్లు తెలుస్తుంది. ఒక ఎగువ శ్రేణి గుమ్మస్తా చేయవలసిన పోస్టులో, ట్రైనింగ్ ఆఫీసర్ సర్వీసును వాడుకుంటున్నారంటే అధికారులు కర్ర పెత్తనం ఏ స్థాయిలో కొనసాగుతుందో స్పష్టమౌతుంది. ఇలా ట్రైనింగ్ ఆఫీసర్ విధులు మిస్‌చే యడం వల్ల రెండు రకాలు నష్టాలు జరిగే అవకాశాలు ఉంటాయని కొందరు ఎంప్లాయిస్ అభిప్రాయపడుతున్నారు. దీని వల్ల ఉన్నపోస్టులో ఉద్యోగం చేయకపోవడం అంటే ట్రైనింగ్ ఆఫీసర్‌గా చేయాల్సిన పనిని విస్మరించి వేరొక విభాగంలో చేయడం. అది కూడా డిప్యూటేషన్ ముసుగులోనే. అసలు వాహనాలు అన్నీ ఇలా అధికారులే వినియోగిస్తుంటే ఐటిఐలోని మోటారు వెహికిల్ మెకానిక్ అనే ట్రేడ్ (డీజిల్ మెకానిక్ , మోటారు మెకానిక్ కోర్సు) కోసం వచ్చిన విద్యార్థులకు ఎటువంటి శిక్షణ ఇవ్వడం లేదనే విషయం స్పష్టమౌతుందని, అయితే కొందరు అధికారులు అయితే ఒక వాహనాన్ని తన సొంతానికి మరొక వాహనాన్ని తమ కటుంబ సభ్యుల కోసం కూడా వినియోగిస్తున్నారంటే ఉపాధి మరియు శిక్షణా సంస్థలోని ఉన్నతాధికారులు పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. జోన్-1లో ఒక రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వినియోగించే రెండు వాహనాల్లో ఒకటి కాకినాడలో సదరు అధికారి బంధువుల వద్ద, మరొకటి తన వద్ద ఉన్నాయి. అలాగే మరొక డిప్యూటీ డైరెక్టర్ వినియోగించే రెండు వాహనాల్లో ఒకటి ఒకటి హెడ్డాఫీస్‌లోనూ మరొకటి ఆర్‌డివి ఆఫీసు తిరుపతిలోనూ ఉన్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే సదరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతల్లో ఉన్నారు. అతనే హెడ్డాఫీసులో డిప్యూటీ డైరెక్టర్‌తో పాటు జాయింట్ డైరెక్టర్ కూడా. అలాంటి అన్ని హెూదావాళ్లే పదోన్నతులు ఎవరికీ రానియ్యకుండా వాళ్లే అన్ని హెూదాల్లోనూ కొనసాగుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇలా ఒకటికి మించి రెండు, మూడు పోస్టుల్లో ఒకే అధికారి చలామనీ అవుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రొసీజర్ ప్రకారం ఇలాంటివి పర్యవేక్షించేందుకు స్టోర్‌కీపర్‌గా ఒక సీనియర్ అసిస్టెంట్‌ని వేయాల్సి ఉంది. అయితే దీనికి భిన్నంగా ఐటిఐలో ఒక ముఖ్యమైన ట్రైనింగ్ అధికారి పోస్టులో ఉన్న వ్యక్తిని క్లరికల్ జాబ్‌లో నియమించారంటే డిడి, ఆర్‌డివి, జెడి స్థాయి అధికారులు ఏ స్థాయిలో చక్రం తిప్పుతున్నారో స్పష్టమౌతుంది. అలాగే క్రింది స్థాయి ఉద్యోగులను కూడా ఎంత బాసిసలుగా చూస్తున్నారో కూడా తేటతెల్లమవుతుందనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఇదిలా ఉంటే వీటన్ని టికి మించి మరో ట్విస్ట్ ఏంటం టే....ట్రైనింగ్ ఆఫీసర్‌ని సీనియర్ అసిస్టెంట్‌గా డిప్యూటేట్ చేసినప్పటికీ ఈ వాహనాల సెక్షన్ తతంగా న్నంతా హెచ్‌వోడిలో ఈ ఫైల్స్ మొత్తాన్ని పర్యవేక్షిం చేందుకు ఒక వింగ్‌ని వేర్పాటుచేశారంటే ఉపాధి మరియు శిక్షణా శాఖలో ఏ స్థాయిలో అడ్డగోలు వ్యవహాలు సాగుతున్నాయో స్పష్టమౌతున్నాయి.



## రాజమండ్రిలో భారతీయ జనతా పార్టీ

# 44వ ఆవిర్భావ దినోత్సవం

### హాజరైన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, కుటుంబ సభ్యులు





**రాజమహేంద్రవరం ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** స్థానిక రాజమండ్రి అర్బన్ విద్యుత్ కాలనీ హైవే ఎస్ పి ఆఫీస్ ఎదురుగా నూతన పార్లమెంట్ ఎన్నికల కార్యాలయము ప్రారంభించడం జరిగింది మరియు భారతీయ జనతా పార్టీ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి నూతన ఎన్నికల కార్యాలయము వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి శ్రీ సిద్ధార్థ నాథ్ సింగ్ మరియు విశిష్ట అతిథిగా పేరెల్ల చంద్రశేఖర్ జి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా లోక్ సభ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పొత్తులో భాగమైనటువంటి తెలుగుదేశం జనసేన కార్యకర్తలతో కలిసి పార్లమెంట్లో అత్యధిక మెజారిటీతో గెలిపించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి విశ్వనాథరాజు, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి లంక దినకర్, రేలంగి శ్రీదేవి, కృష్ణ భగవాన్, కోడూరు లక్ష్మీనారాయణ, రొంగల గోపి శ్రీనివాస్, కొల్లివలస హారిక, పరిమ రాధాకృష్ణ, పడాల నాగరాజు,బూర రామచంద్రరావు, పన్నాల వెంకటలక్ష్మి సంతోషి, గుర్రాల వెంకట్రావు,శెట్టిపల్లి శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు





## పురందరేశ్వరిని కలిసిన

# బత్తుల

**కోరుకొండ, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** రాజమహేంద్రవరం లోక్ సభ బిజెపి జనసేన తెలుగుదేశం కూటమి అభ్యర్థి దగ్గుపాటి పురందరేశ్వరిని శనివారం రాజానగరం కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ చెరుకూరి ఫంక్షన్ హాల్ నందు మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు. ఆయనతోపాటు జనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్, అడపా శ్రీనివాస్, టిడిపి నాయకులు తనకాల నాగేశ్వరరావు, మద్దాల రమణ, జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు ఉన్నారు.

# మిసెస్ ఇండియా 2024 టైటిల్ విన్నర్ రత్న మెహెరా...

### – కుటుంబ ప్రోత్సాహంతోనే ఇంతటి అరుదైన గుర్తింపు... రాజమండ్రి మహిళగా చాలా ఆనందిస్తున్నా : రత్న మెహరా





**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** హైదరాబాద్‌కు చెందిన రత్న మెహరా మిసెస్ ఇండియా 2024 టైటిల్ గెలుచుకు న్నారు. న్యూ ఢిల్లీలోని గుర్గావ్‌లో నిర్వహించిన మిసెస్ ఇండియా కాంటెస్ట్‌లో ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈనేపథ్యంలో శనివారం ఉదయం స్థానిక హెూటల్ లా హాస్పిన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రత్న మెహరాను కెకె యాడ్స్ అధినేత ఆర్కే సాయి పరిచయం చేసారు. ఆమె భర్త బలభద్ర రూపేష్ కుమార్ మరోసారి కిరీటాన్ని ధరింప జేశారు. డా.బలభద్ర సురేష్ కుమార్ మాట్లాడుతూ తన మరదలు రత్న మెహరా వ్యాపార రీత్యా హైదరాబాద్ లో ఉంటున్నప్పటికీ రాజమండ్రి వారి కోడలు కావడంతో తన ఆనందాన్ని ఇక్కడ పంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆడవాళ్లు అన్ని రంగాల్లో ముఖ్యంగా ఫ్యాషన్ షో వంటి రంగాల్లో కూడా రాణిస్తున్నారని, కొంతమంది మహిళలు పెళ్లయ్యాక తమ అభిలాషను నెరవేర్చుకోవడం సాధ్యం కాకుండా పోతుందని, అయితే రత్న మెహరా అభిలాషను గుర్తించి తన తమ్ముడు రూపేష్ కుమార్ ప్రోత్సాహం అందించాడని డా సురేష్ కుమార్ తెలిపారు. హిమబిందు సురేష్ కుమార్ మాట్లాడుతూ తన సోదరి చేసిన కృషికి , మరిది అందించిన సహకారం తోడై ఈ విజయం దక్కిందని అన్నారు. రూపేష్ కుమార్ మాట్లాడుతూ రత్న మెహరా తమ ఇంట్లో రాణియేనని, అయితే మిసెస్ ఇండియా విన్నర్ గా నిలవడం వలన రాణులకే రాణి అయిందని వ్యాఖ్యానించారు. రత్న మెహరా మాట్లాడుతూ తనకు కుటుంబ సహకారం పుష్కలంగా అందిందని, తన కుటుంబమే తన బలం అని, అందుకే విన్నర్ గా నిలిచానని చెప్పారు. దేశం నలుమూలల నుండి మహిళలు పాల్గొన్న ఈ కాంటెస్ట్ లో అనేక ఇంటర్వ్యూలు, ఆడిషన్ల తర్వాత, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 30 మంది నిష్ణాతులైన మహిళలు గ్రాండ్ ఫినాలేకు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఫైనలిస్టులంతా టూరిజం రౌండ్, నేషనల్ కాస్ట్యూమ్ రౌండ్, టాలెంట్ రౌండ్, రెట్రో రౌండ్, ఫిట్‌నెస్ రౌండ్, ఫుడ్ కనెక్ట్ రౌండ్, గ్లిట్జ్ అండ్ గ్లామర్ రౌండ్, యాంజిల్స్ రౌండ్, ఫ్యాషన్ రౌండ్, ప్యాషన్ రౌండ్, క్లాసికల్ డ్యాన్స్ రౌండ్, ప్రశ్న వంటి అనేక రౌండ్‌ల పరీక్షలకు లోనయ్యారని వివరించారు. ధైర్యం, దయ, తెలివి, తేజస్సు ప్రదర్శించడం కోసం రౌండ్, ర్యాంప్ వాక్‌లకు సమాధానం ఇవ్వడంతో అన్ని పరీక్షల తర్వాత, గ్రాండ్ ఫినాలేలో విన్నర్ గా నిలిచానని, ఈ కిరీటాన్ని అలంకరించారని రత్న మెహరా తెలిపారు.

గతంలో కొన్ని టెలివిజన్ పోటీలలో కూడా పాల్గొన్నానని, ముఖ్యంగా ఈటివి నిర్వహించిన "పరిపూర్ణ మహిళ" షోలో విజేతగా నిలిచిన తాను సెప్టెంబర్ 2023లో హైదరాబాద్‌లో జరిగిన మిసెస్ ఇండియా తెలంగాణ, 2023 టైటిల్ కోసం రన్నరప్ గెలుచుకున్నట్లు రత్న మెహరా తెలిపారు. మిసెస్ ఇండియా తెలంగాణ ప్రయాణం అద్భుతమని, మిసెస్ ఇండియా తెలంగాణ పోటీల సందర్భంగా పోచంపల్లి నేత కార్మికులను ప్రోత్సహించ డం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. సమాజానికి తిరిగి ఇవ్వాలని నమ్మడం వలన మిసెస్ ఇండియా తెలంగాణ 2023 గెలుచుకున్న తర్వాత, ఆమె అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆమె చెప్పారు. బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ కోసం అనేక ర్యాంప్ వాక్‌లు చేసి, బ్రెస్ట్ క్యాన్సర్‌పై పోరాటంలో చేతులు కలిపినట్లు ఆమె చెప్పారు. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి, ఆర్థిక సహాయం, మార్గదర్శ కత్వం ద్వారా అనేక మంది నిరుపేద పిల్లల విద్య కోసం సహాయం కూడా చేసినట్లు ఆమె తెలిపారు. సొసైటీ ఫర్ ఎంపవరింగ్ ఉమెన్ టు అచీవ్ (ఎస్ ఈ డబ్ల్యు ఏ ), మహిళల సాధికారత లక్ష్యంతో సభ్యురాలిగా, విద్య, సంస్థ, తాదాత్మ్యం, మెరుగుదల, సాధికారత, పర్యావరణం, ఇతర కార్యక్రమాల వంటి వివిధ కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్నామని వివరించారు. ఈ పోటీ కోసం నెలల తరబడి కష్టపడ్డానని, ఆరు మాసాలు ఎక్కువగా కృషి చేసినట్లు రత్న మెహరా తెలిపారు. పోటీ పడుతున్న ప్రతి స్త్రీ తమదైన రీతిలో అద్భుతంగా ఉన్నప్పటికీ, ఆమెలో ఉన్న పట్టుదల, కృషి, నైతికత, నాయకత్వ నైపుణ్యాలు ఆమెను వేరుగా ఉంచుతాయని తెలిపారు.ఇంతటి గౌరవప్రదమైన గౌరవం లభించినందుకు ఆమె హర్షం వ్యక్తం చేశారు. తన భర్త మిస్టర్ రూపేష్ కుమార్, మిసెస్ ఇండియా 2024 బెస్ట్ సపోర్టివ్ హజ్బెండ్ అవార్డును గెలుచుకోవడంతో తన ఆనందం రెట్టింపయిందన్నారు. విశేషమైన, అసాధారణమైన మద్దతు తెల్పి, మార్గదర్శకత్వం వహించిన శ్రీమతి మమతా త్రివేది (డైరెక్టర్, మిసెస్ ఇండియా తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్), శ్రీమతి దీపాలి ఫడ్నీస్ (డైరెక్టర్, మిసెస్ ఇండియా)కి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పోటీ సమయంలో తనను ప్రోత్సహించి, ఓటు వేసిన తన స్నేహితులు, బంధువులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కాగా రత్న మెహెరా హైదరాబాద్‌లో పుట్టి పెరిగి, సికింద్రాబాద్‌లోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య అభ్యసించి, హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ నుండి పట్టభద్రురాలయ్యారు. కంప్యూటర్ అప్లికేషన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉంది. తన భర్తతో కలిసి ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభించి, సంకల్పంతో పాటు కృషితో, వారు తమ సంస్థను అనేక రెట్లు పెంచారు. వందల మంది యువకులకు ఉపాధి ఇచ్చారు. అభిరుచి, అంకితభావం, కష్టపడి పనిచేయడం, సానుకూల ఆలోచన, నాయకత్వ నైపుణ్యాలు ఆమె బలాలు. ఇద్దరు చిన్నపిల్లల తల్లి కావడంతో వ్యాపారాన్ని, కుటుంబాన్ని రెండు కళ్లలాగా నిర్వహిస్తూ, ఆనందంలో అందం ఉందని ఆమె అన్నారు. ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉండాలని, జీవితాన్ని సంపూర్ణంగా జీవించాలని, మగవారి కంటే మహిళలు ఎక్కడా తక్కువ కాదనిబలంగా నమ్ముతానని ఆమె తెలిపారు. మరో జన్మలో కూడా మహిళ గానే పుట్టాలని కోరుకుంటు న్నట్లు కాంటెస్ట్ లో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చానని చెప్పానని రత్న మెహరా పేర్కొంటూ, సహనానికి స్త్రీ మారుపేరన్నారు.ప్రసవం తర్వాత మహిళ ఎంతటి ఆనందం పొందుతుందో ఈ కాంటెస్ట్ లో విన్నర్ గా నిలిచినపుడు అదే భావన కలిగిందని ఆమె వ్యాఖ్యానించారు. మెహర్ బాబా భక్తులం కనుక పేరు చివర మెహరా అని పెట్టుకున్నామని చెప్పారు.




## ఎన్డీయే కూటమికి

# గెలుపు ఖాయం

### ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభ



**రౌతులపూడి ప్రతినిధి, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా ఆశయ సాధనలో భాగంగా నియోజక వర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని గా పోటీ చేయుచున్న తన తల్లి వరుపుల సత్య ప్రభ రాజా గెలుపు కోసం తనయుడు వరుపుల వారసుడు. నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ యువ నాయకులు, సాయి తర్శిత రౌతులపూడి మండలము దిగువశివాడ గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. దిగువ శివాడ టిడిపి శ్రేణులు సాయి తర్షిత్ ఘన స్వాగతం పలికా రు... అడుగడుగున మహిళలు వారింటికి స్వాగతం పలుకుతూ పూలు చల్లుతూ, హారతులు ఇస్తూ. బ్రహ్మరథం పట్టారు.. అమ్మని గెలిపించే బాధ్యత మాది అంటూ తర్షిత్‌కి. హామీ ఇచ్చారు. యువకులు తర్షిత్ తో సెల్ఫీలు దిగుతూ, ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులు అంతా రాజన్న వారసుడు వచ్చాడు అంటూ నినాదాలు తో ప్రచారం హెూరెత్తించారు. ప్రచారంలో భాగంగా తర్షిత్ కర పత్రాలు పంచుతూ మ్యానిఫెస్టోలో అంశాలు ప్రచారం చేస్తూ అమ్మని గెలిపించాలని, సైకిల్ కి ఓటు వేయాలి అని ఓటర్లను కోరారు... కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపి, జనసేన, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## గుమ్మళ్ళదొడ్డిలో

# మజ్జిగ చలివేంద్రం

### అపర్ణ ఏజెన్సీస్ కిషోర్ సేవలు




**గోకవరం, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో బిపిసిఎల్ బంకు వద్ద అపర్ణ ఏజెన్సీస్ యజ మాని పి కిషోర్ మజ్జిగ చలి వేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం ఈమజ్జిగ చలివేం ద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. వేసవి తాపం, ఉష్ణోగ్రతల తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా చలివేంద్రం ద్వారా ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. జాతీయ రహదారి కావడంతో పాటు, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో శనివారం వాల్మీక వెంకటేశ్వర స్వామి వారి ఆలయం కలిగి ఉండటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో రోజంతా ఈమజ్జిగ చలి వేంద్రం ద్వారా అందించిన సేవలు ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడ్డాయి.

రాజమండ్రి నుండి రంప చోడవరం వైపు వెళ్లే ప్రయాణికులతో పాటు, గుమ్మళ్ళదొడ్డి ఆలయానికి వచ్చే భక్తులు చలివేంద్రం వద్ద ఆగి మజ్జిగ తాగి దాహార్తి తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో గుమ్మళ్ళదొడ్డి గ్రామానికి చెందిన ఏగి బాబు రావు, ఆటోయూనియన్ నాయకులు సుందరంతో పాటు బంకు సిబ్బంది, అపర్ణ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాల్లో

# నిత్య పూజల కోసమే సేవలు

### కంబాల శ్రీనివాసరావు వెల్లడి



**గోకవరం, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** దేవాలయాలలో నిత్యం పూజ కార్యక్రమాలు జరగాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కాలంలో రంపచోడవరం మండలం ఊట్ల గ్రామంలో వెలిసిన స్వయంబు శ్రీ నాగమల్లికార్జునస్వామి ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు విరాళం అందజేసినట్లు, ఈ ప్రహరీ గోడను ప్రారంభించడానికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారని, ప్రహరీ గోడను శనివారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వల్లూరి జగన్నాధరావు శర్మ, పవులూరు సుబ్రహ్మణ్యం, మహిపాల దుర్గారావు, మంగరౌతు పద్దరాజు, గోకవరం గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూను కలిసిన

# మద్దాల రమణ

**కోరుకొండ, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన మద్దాల రమణ శనివారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్బంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఆయనను, జగ్గంపేటలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమారులను కలిసినట్లు తెలియజేశారు. ఈసందర్భంగా పార్టీ కండువా వేసి ఆహ్వానించారని వివరించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు బదిరెడ్డి రాజా, తనకాల నాగేశ్వరావు, గంగిశెట్టి చంటిబాబు, బుద్ధా బాపూజీ, జనసేన పార్టీ నాయకులు అడపా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఆర్థికంగా నష్టం చేసిన తమ్మునిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు అన్న వినతి



**కాకినాడ, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** తనకు ఆర్థికంగా నష్టం కలిగించిన తమ్మునిపై తగు చర్యలు తీసుకోవాలని కరప పోలీసులను అన్న దోనం అప్పారావు శనివారం పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కరప మండలం కొంగోడు గ్రామానికి చెందిన దోనం అప్పారా వు చెరువులో చేపలు, రొయ్యలు పెంచుకుంటూ జీవనం గడుపుతున్నాడు. అప్పారావు సాగు చేసుకుంటున్న చెరువు నుండి కాలువలోకి తూము ఏర్పాటు చేసి రొయ్యలు, చేపలు బయటకు పోయేలా చేశారని పేర్కొన్నారు. కనుక ఆర్థికంగా నష్టం కలిగించిన తమ్మునిపై చర్యలు తీసుకోవాలని అప్పారావు కరప పోలీసులకు గతంలో ఫిర్యాదు చేశారు. తమ్మునిపై చర్యలు తీసుకోకపోవడంతో అప్పారావు కుటుంబ సభ్యులు శనివారం కరప పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

## అశేష జన వాహిని మధ్య

# నందమూరి బాలకృష్ణకు ఘన స్వాగతం

- భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు...
-నన్ను నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు, నాయకులకు అండగా వుంటాం...
-వచ్చేది మన ప్రభుత్వమే..

**హిందూపురం, ఏప్రిల్ 6 (ఆంధ్ర పత్రిక):** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు టికెట్ ఖరా రైన తొలిసారిగా హిందూపురానికి బాలయ్య విచ్చేయడంతో పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం సాయంత్రం బెంగళూరు విమానాశ్రయం నుంచి హిందూపురం చేరుకున్న బాలయ్య సూగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పూజల అనంతరం కూటమి పార్టీలు టిడిపి, భారతీయ జనతా పార్టీ, జనసేన కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతించారు. అక్కడి నుంచి వేలాది మంది కార్యకర్తలను బాలయ్య అభివాదం చేస్తూ ర్యాలీగా చిన్న మార్కెట్ చేరుకున్నారు. చిన్న మార్కెట్ కూడలిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెయిన్ బజార్ నుంది గాంధీ సర్కిల్ వద్దకు బాలకృష్ణ ర్యాలీ చేరుకుంది. అక్కడ పార్టీ శ్రేణులు భారీ క్రేన్ తో గజమాల ద్వారా బాలయ్యను స్వాగతించారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి జై బాలయ్య జై జై బాలయ్య టిడిపి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాలకృష్ణ ప్రజలకు వివాదం చేస్తూ అంబేద్కర్ కూడలి చేరుకున్నారు. అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ర్యాలీలో జనసేన,టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయా పార్టీల జెండాలను చేత పట్టుకుని ద్విచక్ర వాహనాల్లో ముందుకు కదులుతూ పెనుకొండ రోడ్డు





మీదగా గుర్నాథ్ థియేటర్,ఆర్టీసీ బస్టాండ్ మేళాపురం తెలుగు తల్లి సర్కిల్ చేరుకున్నారు. తెలుగు తల్లి విగ్రహానికి బాలకృష్ణ పూలమాలలు వేసి కార్యకర్తలకు అభివాదం చేశారు. దాదాపు 3 గంటలకు పైగా జరిగిన ర్యాలీలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధితోనే సమాజం అభివృద్ధి

-ప్రభుత్వ, పాలకుల నిర్లక్ష్య కారణంగా విద్యారంగం వెనకబాటు....
-హిందూపురం ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యం...
-శ్రీ పీఠం పరిపూర్ణానంద స్వామి



**హిందూపురం, ఏప్రిల్ 6 (ఆంధ్ర పత్రిక) :** విద్యాభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని విద్యారంగాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాకినాడ శ్రీ పీఠం పరిపూర్ణానంద స్వామి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని శ్రీకంఠపురంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలను పరిశీలించిన పరిపూర్ణానంద స్వామి, పాఠశాల, కళాశాలలో నెలకొన్న పలు సమస్యలపై ఆయన ఆరా తీశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నప్పటికీ వారికి సరైనటువంటి భవన సదుపాయం లేకపోవడంతో మూతపడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వ అధికారులు, పాలకుల నిర్లక్ష్య కారణంగా విద్యారంగం వెనకబడుతూ, ప్రైవేట్ విద్యారంగం ముందుకెళుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం తాను రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరిగిందని అందులో భాగంగానే హిందూపురం నుండే నా రాజకీయ ప్రస్థానం ప్రారంబిస్తున్నానని తెలిపారు. హిందూపురం నియోజ కవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సంకల్పించానని తాను ఎంచుకున్న సప్తపది అంశాల్లో మూడో అంశం విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో పార్లమెంట్ స్థానం నుండి తప్పనిసరిగా పార్టీ యొక్క సింబల్ పై పోటీ చేయబోతున్నట్లు తెలిపారు. జాతీయ జనతా పార్టీ ఏమైనా మొండి చేయి చూపితే ఇండిపెండెంట్గా అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తానని తెలిపారు. తనకు తన,మన అనే తారతమ్యం లేదని నిస్వార్థంగా రాజకీయ పరంగా సమాజానికి సేవ చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తరప్రదేశ్ అభివృద్ధిలో చాలా వెనుకబడిందని ఇదేవిధంగా ఆ రాష్ట్రంలో ఎక్కడ చూసినా దాడులు, దౌర్జన్యాలు, రౌడీయిజం ఉండేదన్నారు. అదే సన్యాసి ఆదిత్య యోగి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ రాష్ట్రం ఎంతో ప్రశాంతంగా ఉంటూ అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. అలా తాను కూడా హిందూపురం ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజా ప్రతినిధి అయి హిందూపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# ఆర్.ఎస్.పి అభ్యర్థులను బలపరచండి



**హిందూపురం, ఏప్రిల్ 6 (ఆంధ్ర పత్రిక) :** దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న రెవల్యూషనారి సోషలిస్ట్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆర్ ఎస్ పి రాష్ట్ర కన్వీనర్ సుబ్బారాయుడు కోరారు.శనివారం పట్టణంలో ఆర్ఎస్పీ నాయకుడు శ్రీనివాసులు అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు హాజరయ్యారు. సమావేశంను ఉద్దేశించి అయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం, ఆర్ ఎస్ ఎస్ మతోన్మాదులు అరాచకాలు ఎక్కువ అయ్యాయని పేర్కొన్నారు. వాటిని ఎదుర్కోవాలంటే వామపక్ష పార్టీలు ఐక్య ఉద్యమాలు చేయాలనీ అన్నారు. ఎలక్ట్రోటల్ బాండ్లతో కోట్లు రూపాయలు సొమ్ము చేసుకున్న బీజేపీని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అలాగే పౌర సత్వ చట్టాన్ని, ఎన్ ఆర్ సిలను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. దేశంలో బీజేపీ లాంటి మతోన్మాదుల కు బుద్ధి రావాలంటే రానున్న ఎన్నికల్లో బీజేపీని గద్దె దించాలని, ఆర్ ఎస్ పి పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాసులు, మడకశిర అసెంబ్లీ అభ్యర్థి గంగప్పను గెలిపించాలని కోరారు. అనంతరం ఆర్ ఎస్ పి నూతన జిల్లా కమిటీని 11 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సభ్యులుగా చంద్ర, నరేంద్ర,వెంకటేశ్వర్లు,గంగప్ప, తిమ్మక్క రామాంజనేయులు నరసింహులు తిమ్మప్ప శ్రీరాములు హారి తదితరులు పాల్గొన్నారు.

## ఒక అవకాశమివ్వండి...

# అభివృద్ధి చేసి చూపిస్తా..

- పుంగనూరు ఉమ్మడి పార్టీల అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి



**చౌడేపల్లి, ఏప్రిల్06 (ఆంధ్రపత్రిక):** ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి విధాలా చేస్తానని పుంగనూరు నియోజకవర్గం ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రా రెడ్డి (చల్లా బాబు) స్పష్టం చేశారు.చౌడేపల్లి మండలం,లద్దిగం పంచాయతీలో టిడిపి శ్రేణులతో కలిసి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇందులో భాగంగా చల్లా రామచంద్రారెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేస్తూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు.వైకాపా ప్రభుత్వం అన్ని రకాల చార్జీలను అమాంతం పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని విమర్శించారు.వారి విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి,యువ నాయకులు ప్రదీప్ రాజు మరియు మండల తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపికా వేణు రెడ్డి



**లేపాక్షి ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని బిసల మానే పల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని రాజీవ్ నగర్, వెంకటా పురం, ఓబులాపురం, బిసల మా నేపల్లి గ్రామాలలో మండల కన్వీ నర్ నారాయణ స్వామి ఆధ్వర్యం లో ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హిం దూపురం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి దీపిక మాట్లాడుతూ జగనన్న కులం జూడం ,మతం జూడం, అనే రీతిలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాడని గ్రామ సచివాలయాలు వాలంటీర్ వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించాడని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం రైతులకు రైతు భరోసా, అక్క చెల్లెమ్మలకు అమ్మ ఒడి ,చేయూత, వృద్ధాప్య పింఛన్లు, ఆసరా కార్యక్రమాలు అయితేనేమి జగనన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాడని,ఈ సంక్షేమ ఫలాలు నిరంతరం కొనసాగాలంటే, తిరిగి జగనన్న సీఎం చేయాలని రానున్నటువంటి ఎన్నికలలో రెండు బటన్లు నొక్కి ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకురాలు మధుమతి ,జెడ్పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి ,మండల కన్వీనర్ నారాయణస్వామి, మండల మండలంలోని వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ పరిధిలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ యువ నాయకుడును కలిసిన

# ఎంపీ అభ్యర్థి శాంతమ్మ



**హిందూపురం, ఏప్రిల్ 6 (ఆంధ్ర పత్రిక) :** మున్సిపాలిటీ పరిధిలోని శాంతి నగర్ లో వైస్సార్సీపీ యువ నాయకుడు మనోజ్ (మింటు) వారి ఆహ్వానం మేరకు వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎంపీ అభ్యర్థి శాంతమ్మను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో వైస్సార్సీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మునిసిపల్ చైర్ పర్సన్ డిఎన్ ఇంద్రజ, 32 వ వార్డు కౌన్సిలర్ కిరోసిన్ బాబా, లైఫ్ వరల్డ్ ఉదయ్, చైతన్య గంగిరెడ్డి, రైల్వే ప్రసాద్, చాంద్ భాషా, బాపూజీ నగర్ శ్రీరాములు, ముతువల్లి సుభాన్, శ్రీనివాసులు, శివన్న, ఆంజనేయులు, వైఎస్ఆర్సిపి, స్థానిక, యూత్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిల

# గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం



**చౌడేపల్లి, ఏప్రిల్06 (ఆంధ్రపత్రిక) :** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేస్తామని వైసిపి నాయకులు స్పష్టం చేశారు.ఎన్నికల ప్రచార భాగంగా శనివారం వైసిపి దళిత విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు బాబు,ఆనంద ప్రకాష్,రాష్ట్ర ఎస్సీ సెల్ నెంబర్,మండల దళిత నాయకుల ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి మరియు ఎంపీ మిథున్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ చేయని విధంగా ప్రతివర్గానికి,ప్రతి ఒక్కరికి పథకాలు అందేవిధంగా పేదలకు బడుగు,బలహీన వర్గాల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని కొనియాడారు.మీ ఇంట్లో మేలు జరిగి ఉంటేనే వైఎస్ఆర్సిపి కి ఓటు వేయాలని ముఖ్యమంత్రి కోరడం ఆయన పరిపాలన నిదర్శనమన్నారు.వైఎస్ఆర్సిపి చేసిన మేలును గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని,ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే రామచంద్రారెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ నెంబర్ ఆనంద ప్రకాష్,రాష్ట్ర ఎస్సీ కార్యదర్శి మల్లారపు మధు,జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న రాయుడు,చౌడేపల్లి మండల ఎస్సీ మండల అధ్యక్షులు (వైఎస్సార్సీపీ) చారాల గోవిందు, కాటిపేరి భాస్కర్,బోయకొండ డిష్ సూరి,శెట్టి పేట శంకరప్ప మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

## దారి దోపిడీ దొంగలు అరెస్టు

# రిమాండుకు తరలింపు

**బంగారుపాళ్యం-ఏప్రిల్ 6(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని బెంగళూరు చెన్నై జాతీయ రహదారిపై తిమ్మోజిపల్లి వద్ద ఉన్న సిమెంటు గోడౌన్ వద్ద ఈనెల 1వతేది అర్ధరాత్రి ఆగి ఉన్న లారీలో డ్రైవరు బెదిరించి 4000వేలు నగదు సెల్ఫోన్ దొంగతనం చేసి అదేరోజు వినాయకపురం వద్ద ఆగి ఉన్న మరో లారీ డ్రైవరును బెదిరించి సెల్ ఫోన్ ను దొంగతనం కేసులో ముగ్గురిని కె.జి సత్రం వద్ద ఉన్న రెడ్డి డాబా వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 3 సెల్ ఫోన్ లు 4000వేలు నగదు రెండు మోటార్ బైక్ లను స్వాధీనం చేసుకుని చిత్తూరు మూడో గేటుకు చెందిన చంద్రు (19), కాలేపల్లికి చెందిన గోపీనాథ్ (21), చిత్తూరు జెండా మాను వీధికి చెందిన దినకర్ (20) అనే ముగ్గురుని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచినట్లు సిఐ లక్ష్మయ్య తెలిపారు.

## మోహన్ కుమార్ తల్లి కర్మ క్రియలు కార్యక్రమంలో

# పాల్గొన్న భీమనేని చిట్టిబాబు



**పాలసముద్రం,ఏప్రిల్ 6(ఆంధ్రపత్రిక):** గంగాధర నెల్లూరు నియోజకవర్గ, పాలసముద్రం మండలం, ఎస్ ఆర్ ఆర్ కండిగ గ్రామపంచాయతీ సర్పంచ్, తిరుపతి ఎస్వీ డిజిటల్స్ అధినేత మోహన్ కుమార్ తల్లి కర్మ క్రియలు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు

## అగ్ని ప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన వారికి

# ఆర్థిక సాయం అందచేత



**పాలసముద్రం,ఏప్రిల్ 6(ఆంధ్రపత్రిక):** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ, ఎస్ఆర్ పురం మండలం, ఉడమలకుర్తి పంచాయతీ, తురకమెట్ట గ్రామం, రైతు నాగరాజు చెరకు తోట అగ్ని ప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన సందర్భం గా రైతు పొలాన్ని పరిశీలించి వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు

# ఇంటింటి ప్రచార కార్యక్రమం



**పాలసముద్రం,ఏప్రిల్ 6(ఆంధ్రపత్రిక):** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, పాలసముద్రం మండలం, కావేరి రాజ పురం పంచాయతీ నందు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ విఎం థామస్, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు నియోజకవర్గ పరిశీలకులు రవి ప్రకాష్ ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచార కార్యక్రమం మరియు శంఖారావం సూపర్ సిక్స్ నమోదు కార్యక్రమాన్ని యూనిట్ ఇంచార్జ్ ఎం వాసు నాయుడు సహకారంతో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శాంబశివన్ నియోజకవర్గ యువత కార్య నిర్వాహ కార్యదర్శి తంగరాజు, మండల ఐటీడీపీ అధ్యక్షులు నాగరాజు సింహరాశిపురం పంచాయతీ ప్రధాన కార్యదర్శి చిన్నదరై, సీనియర్ నాయకులు ఏలుమలై, నియోజకవర్గ యువత కార్య నిర్వా కార్యదర్శి హేమాద్రి, పురుషోత్తం, బాబు, ఎస్ఆర్ఆర్ కండ్రిగ పంచాయతీ ప్రధాన కార్యదర్శి ఎరుములై, పాండివెల్ తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూడు నెలలుగా జీతాలు అందని అంగన్వాడీలు



**పత్తికొండ,ఏప్రిల్ 6,(ఆంధ్ర పత్రిక):** గత మూడు నెలలుగా జీతాలు అందక అంగన్వాడి టీచర్లు ఆయాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమ్మె చేసిన కాలానికి కూడా జీతాలు ఇస్తా మని, యూనియన్ నాయకుల చర్చల్లో మంత్రులు వెల్లడించినా ఇప్పటివరకు జీతం మంజూరు కాకపోవ డంతో అంగన్వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జనవరి నుంచి గర్భవతులు, బాలింతలకు అందించాల్సిన చిట్టీలు వైఎస్ఆర్ కిట్టు, రాగిపిండి అటుకులు ,బెల్లం, ఖర్జూరాలు, నిలిచి పోయాయి.. ప్రతి ఏడాది మార్చి బడ్జెట్ లోపల జీతాలు కాయగూరల బిల్లులు ఇంటి అద్దెలు అన్ని చెల్లించేవారని, ఈ ఏడాది ఇప్పటి వరకూ బిల్లులు మంజూరు కాకపోవటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంగన్వాడిలు ఆవేదన వ్యక్తం చేశారు. పనిచ అలాగే ఎండలు మండిపోతున్నా వేసవి దృష్ట్యా వొంటి పూట బడులు ప్రారంభించకపోవడం విచారకరమని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అంగన్వాడీలకు వొంటి పూటబడులు అమలు చేయాలని కోరుతున్నారు అలాగే పెండింగ్లో ఉన్న జీతాలు, సమ్మె కాలానికి జీతం, బిల్లులు మంజూరు చేయాలని అంగన్వాడిలు కోరుతున్నారు.

# సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సైనిక కవాతు



**లేపాక్షి, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోనిసిరివారం, పులమతి,సడ్లపల్లి, పంచాయతీలలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ ఇన్స్పెక్టర్ వీరయ్య లేపాక్షి మండల ఎస్సై గోపి ఆధ్వర్యంలో సైనిక కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై గోపి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య రాజకీయాలను ఎండగట్టాలి

**కడప, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):** వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి సీఎం జగన్ టికెట్ ఎలా ఇస్తారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. కడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడారు. వివేకా కేసులో అవినాశ్‌ను సీబీఐ నిందితుడిగా తేల్చిందన్నారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని కోరారు. హత్య రాజకీయాలను ప్రోత్సహించే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీబీఐ నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి మళ్లీ ఎలా టిక్కెట్ ఇచ్చారని ప్రశ్నించారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. సీబీఐ విచారణ ఎందుకు వద్దన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నేరం చేయకపోతే విచారణకు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆక్షేపించారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహించే వారికి బుద్ధి చెప్పాలని కోరారు. కడప ప్రజలకు అందుబాటులో ఉంటా.. వైఎస్సార్ లాగా సేవ చేస్తా అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన జగన్.. ఒక్కటైనా నెరవేర్చారా?. ముస్లింల పక్షాన నిలబడేది కాంగ్రెస్ మాత్రమే. స్థానిక ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ ప్లాంట్‌పై మాట్లాడలేదు. కడప ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటా. వైఎస్సార్‌లా సేవ చేస్తానని షర్మిల అన్నారు. జగన్మోహన్ రెడ్డి బీజేపీకి బానిస షర్మిల అన్నారు. గోద్రాలో దాడులు జరిగితే జగన్ నోరు విప్పలేదని మండిపడ్డారు. బీజేపీ అంటేనే గిట్టని వైఎస్సార్‌కు బీజేపీకి బానిస అయిన జగన్ వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు చేసిన జగన్ వారిని దారుణంగా మోసం చేశారని ఆక్షేపించారు. ఇమామ్ లకు రూ.15 వేలు వేతనం, ముస్లిం బ్యాంక్, చనిపోతే రూ.5 లక్షల బీమా వంటి ఎన్నో హామీలు ఇచ్చిన జగన్ అధికారంలోకి రాగానే వాటిని విస్మరించారని ఆరోపించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు ముస్లింల పక్షాన లేరన్న షర్మిల.. కాంగ్రెస్ మాత్రమే ముస్లింలకు భరోసా ఇస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్రానికి ఏం చేసిందని వీళ్లు బానిసలు అయ్యారు. విభజన హామీలు ఒక్కటీ బీజేపీ నెరవేర్చలేదు, హోదాపై బీజేపీ మోసం చేసింది. వైఎస్సార్ బతికి ఉంటే కడప స్టీల్ ఎప్పుడో పూర్తి అయ్యేది. కడప స్టీల్ ను శంకుస్థాపన ప్రాజెక్ట్‌గా మార్చారు. మూడు సార్లు శంకుస్థాపన చేసి ఎంపీలు నిద్రపోతున్నారు.

## సిబిఐకి అనుమతిపై కోర్టులో కవిత సవాల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):** భారాస ఎమ్మెల్సీ కవిత దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం కేసులో సీబీఐ విచారణకు అనుమతివ్వడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఆమెను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరింది. దీంతో ఈ నెల 10 వరకు సమయం ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 10న చేపట్టనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి శుక్రవారం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

## భారత్ ఎన్నికల్లో చైనా జోక్యం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** భారత్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల ప్రక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను (ఏఐ) అస్త్రంగా చేసుకోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది. ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు సిద్ధమవుతున్నాయి. దాదాపు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం.. చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్‌లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ మీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది. తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ఉత్తర కొరియాతో కలిసి ఈ చర్యలకు పాల్పడనుందని ఆ సంస్థ థ్రెట్ అనాలసిస్ సెంటర్ జనరల్ మేనేజర్ క్లింట్ వాట్స్ బ్లాగ్ పోస్టు పెట్టారు. అలాగే ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తీసుకొచ్చి, యూఎస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా నకిలీ ఖాతాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తన లక్ష్యాల సాధనకు ఏఐ వినియోగాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమావేశమైన సంగతి తెలిసిందే. వారిద్దరూ ఏఐతో ఎదురవుతున్న సరికొత్త సవాళ్ల గురించి చర్చించారు. 'ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోదీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఏఐ పెద్ద అవకాశమని.. అయితే సవాళ్లు ఉన్నాయని బిల్‌గేట్స్ హెచ్చరించారు.

## దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు

**జైపూర్, ఏప్రిల్ 6:** దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నిప్పులు చెరిగారు. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియాగాంధీ మాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ భావించుకుంటూ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరాలని విపక్ష నేతలను బెదిరి స్తున్నారని, ఈరోజు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఇదంతా నియంతృత్వమేనని, దానికి కలిసికట్టుగా గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు ఎంతో నిర్ణయాత్మక ఎన్నికలని అన్నారు. రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరచడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. రైతులకు కనీసమద్దతు ధర కల్పిస్తామని తొలిసారిగా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఛత్తీస్‌గఢ్‌లో ప్రకటించారని, ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌లను ఈడీ అరెస్టు చేయడాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ, కేంద్రంలోని బీజేపీ హయాంలో విపక్షాలు దాడులకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలోనూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరుకున్నాయని, రైతులు, పేదల గోడు వినే నాథుడే లేడని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోకు 'న్యాయ్ పాత్ర' అనే పేరు పెట్టిందని, ఇది ఎంతమాత్రం ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రకటనల జాబితా ఎంతమాత్రం కాదని, న్యాయం కావాలని కోరుకుంటున్న దేశప్రజల వాణి అని అన్నారు.

## బిజెపితోనే నవ భారత నిర్మాణం

**జయపుర, ఏప్రిల్ 6:** నవ భారత నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాజస్థాన్ అజ్మీర్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అజ్మీర్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ రోడ్ షోకు భారీ సంఖ్యలో జనం రోడ్లపైకి వచ్చారు. ప్రధాని మోదీకి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు అయన. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన రామమందిర నిర్మాణాన్ని తాము నిర్మించామన్నారు. ఈ నిర్మాణంతో మీరందరూ ఆనందంగా ఉన్నారా లేదా అని ప్రజలను అడిగారు ప్రధాని మోదీ. కానీ కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. నిర్మాణం పక్కన పెడితే ప్రాణప్రతిష్ఠ రోజు హాజరుకాలేదన్నారు. ఈ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వల్ల మీ మనసుకు శాంతి చేకూరిందా లేదా అని అడిగారు. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు హాజరైతే వారిని దూరం పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇది శాంతి చూకూరుస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో శ్రీరామ చంద్ర ప్రభువును అనాదిగా పూజిస్తూ వస్తున్నామని, ఎవరైనా ఇతరులు పలకరిస్తే కూడా రాం రాం అని వినయంగా సమాధానం ఇస్తామని చెప్పుకొచ్చారు. అలాంటిది కాంగ్రెస్ రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కాకపోవడంపై చురకలు అంటించారు. అలాగే కాంగ్రెస్ వల్ల అభివృద్ధి మొత్తం వెనుకకు వెళ్లిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నడూ పేదల, అట్టడుగువర్గాల శ్రేయస్సు గురించి.. యువకుల గురించి ఆలోచించలేదన్నారు. 100 ఏళ్ల భారతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రధాని పదవిని పౌరులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు.

## ఉగ్రవాదులను భారత్ విడిచిపెట్టదు

(మొదటిపేజీ తరువాయి)

ఉగ్రవాదులను ప్రభుత్వం విడిచిపెట్టదని తేల్చిచెప్పారు. జాతీయ మీడియాతో మాట్లాడుతూ కేంద్రం వైఖరిని స్పష్టం చేశారు. "దేశంలో శాంతికి విఘాతం కలిగించేందుకు ఏ ఉగ్రవాది అయినా ప్రయత్నిస్తే.. తగిన సమాధానం చెప్తాం. ఒకవేళ వారు పాకిస్థాన్కు పారిపోయినా వదలం. అక్కడికి వెళ్లి మరీ మట్టుపెడతాం. ప్రధాని మోదీ చెప్పింది అక్షరాలా నిజం. భారత్ శక్తిని పాకిస్థాన్ అర్థం చేసుకోవడం ప్రారంభించింది. అలాగే భారత్ ఎప్పుడూ ఏ దేశంపై దాడి చేయదు. వారి భూభాగాలను ఆక్రమించేందుకు యత్నించదు. తన పొరుగుదేశాలతో సత్సంబంధాలను కొనసాగించాలని కోరుకుంటుంది. ఎవరైనా అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే మాత్రం ఉపేక్షించదు" అని స్పష్టం చేశారు. బ్రిటన్‌కు చెందిన 'గార్డియన్' పత్రిక భారత్పై ఇటీవల తీవ్ర ఆరోపణలు చేసింది. 2019లో పుల్వామా ఘటన తర్వాత నుంచి దేశానికి ప్రమాదకరంగా మారుతున్న వ్యక్తులను న్యూదిల్లీ లక్ష్యంగా చేసుకొందని పేర్కొంది. భారత విదేశీ ఇంటెలిజెన్స్ సంస్థ 'రా' దాదాపు 20 హత్యలు చేసి ఉంటుందని ఆరోపించింది. భారత్, పాక్ ఇంటెలిజెన్స్ అధికారులు ఇచ్చిన సమాచారం ఆధారంగానే కథనం రాసినట్లు పేర్కొంది. దీనిపై ఇప్పటికే మన విదేశాంగ శాఖ స్పందించింది. తప్పుడు సమాచారమని, భారత వ్యతిరేక ప్రచారమని పేర్కొంది.

# నేను ఎప్పుడూ పేదల పక్షమే

(మొదటిపేజీ తరువాయి)

యుద్ధమని , మీరంతా సిద్ధామా అని సిఎం జగన్ అన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 9వ రోజు శనివారం సాయంత్రం నెల్లూరు జిల్లా కావలి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం అని, పెత్తందార్ల పక్షాన చంద్రబాబు ఉంటే, పేదల పక్షాన మీ బిడ్డ జగన్ ఉన్నాడని తెలిపారు. సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. మోసం, అబద్దాలు, వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని అన్నారు. కావలిలో జన ప్రభంజనం కనిపిస్తోందని చెప్పారు. మోసగాళ్ల కూటమికి వ్యతిరేకంగా ఈ జిల్లా సిద్ధమంటోందని అన్నారు. విపక్షాల కుట్రలు, కుతంత్రాలు చేధించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు మోసం చేసే చంద్రబాబు, ప్రజలకు మధ్య యుద్ధమని జగన్ అన్నారు. ఈ యుద్ధంలో తాను ఎప్పుడూ ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. మోసగాళ్లంతా చంద్రబాబు పక్షమేనని పేర్కొన్నారు. విశ్వసనీయత, ధర్మాన్ని గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేదలకు చంద్రబాబు చేసిన ఒక్క మంచి పని చెప్పాలని జగన్ సవాలు విసిరారు. చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తొస్తుందా? అని నాలుగు నెలలుగా ప్రశ్నిస్తున్నానని జగన్ తెలిపారు. మంచి చేసి ఉంటే 3 పార్టీలతో పొత్తు ఎందుకు అని ప్రశ్నించారు. అందరి ప్రయోజనాలు రక్షించుకునేందుకు, మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?. ఈ యుద్ధంలో నేను ఎప్పుడూ పేదల పక్షమే. మరో 5 వారాల్లోనే ఎన్నికలు జరగబోతున్నాయి. పేదల భవిష్యత్‌ను నిర్ణయించేది ఈ ఎన్నికలే. మీ బిడ్డ హయాంలో ప్రతి ఇంటికి మంచి జరిగింది. జరిగిన మంచి కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా? 'అంటూ ప్రజలను ఉద్దేశించి అన్నారు. రూ.2 లక్షల 70వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. ఒక్కసారి ఆశీర్వదించినందుకే 58 నెలల పాటు సంక్షేమం అందించా. 99 శాతం హామీలు నెరవేర్చి మళ్లీ ఆశీస్సులు కోరుతున్నా. మీ జగన్ ఇంటింటికి పౌరసేవలు డోర్ డెలివరీ చేయిస్తున్నాడు. చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమే' అని సీఎం జగన్ ధ్వజమెత్తారు. 2014లో ఇదే కూటమి ఇంటింటికీ పంపించిన పాంప్లెట్ గుర్తుందా?. ముఖ్యమైన హామీలు అంటూ మోసపు మాటలు గుర్తున్నాయా?. రైతులకు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానన్నాడు చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా?. ప్రతి నగరంలో హైటెక్ సిటీ అన్నాడు.. నిర్మించాడా?. ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించాం. 99 శాతం హామీలు నెరవేర్చి మళ్లీ మీ ముందుకు వచ్చా. మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు మీరే తోడుగా నిలబడండి. మరో ఐదేళ్ల పాటు మంచి కొనసాగాలంటే మీరు తోడుగా ఉండాలి. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేస్తేనే ఇంటింటి అభివృద్ధి జరుగుతుంది. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలు చెప్పండి. మళ్లీ మోసం చేసేందుకు బాబు కొత్త మేనిఫెస్టోతో వస్తున్నాడు.

# భవిష్యత్తు కోసమే పొత్తు

(మొదటిపేజీ తరువాయి)

పట్టించారని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే అరాచకం.. దోచుకోవడం.. దాచుకోవడమేనని మండిపడ్డారు. 'ప్రజాగళం' యాత్రలో భాగంగా శనివారం గుంటూరు జిల్లాలోని పెదకూరపాడులో భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు నాయుడు కు తెలుగు తమ్ముళు బ్రహ్మరథం పట్టారు. ఈ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు కూడా పాల్గొన్నారు. జగన్ అనాలోచిత చర్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ వస్తుంది కాబట్టే.. ఆ పార్టీతో కలిశానని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసింది తమ కోసం కాదని రాష్ట్రం క్షేమం కోసమని చెప్పారు. రావణాసురుడిని చంపేందుకు వానర సైన్యమంతా కలిసిందని ఆక్షేపించారు. రాముడు దేవుడు అయినప్పటికీ వానరులతో కలిసి పోరాడారని చెప్పారు. వైసీపీ దోపిడీ దొంగలు కృష్ణా నది మీదనే రోడ్డు వేశారని విరుచుకుపడ్డారు. ఇసుకాసురుడిని అంతం చేసి పేదలకు ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తామని తెలిపారు. ఆనాడు తాను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్‌వన్‌గా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్న సదుద్దేశంతో భాజపాతో పొత్తు పెట్టుకున్నామని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో అనేక అరాచకాలు జరిగాయి. ముస్లింలపై అనేక దాడులు జరిగాయి. ముస్లిం మహిళలు, బాలికలను వైకాపా నేతలు వేధించారు. ముస్లింలకు





4శాతం రిజర్వేషన్లు అలాగే ఉంటాయని హామీ ఇస్తున్నా. 2014లోనూ భాజపాతో తెదేపా కలిసే ఉంది. 2014-2019 మధ్య ముస్లింలకు ఏమైనా అన్యాయం జరిగిందా? రాష్ట్రంలో ముస్లింల రక్షణకు నేను హామీ ఇస్తున్నా. జాబు కావాలంటే చంద్రబాబు మళ్లీ రావాలి. గంజాయి కావాలంటే జగన్ ఉండాలి. ఏపీ నుంచి ఎంతోమంది అమెరికాకు వెళ్లారు. తెలుగువాళ్లు అమెరికా వెళ్లేలా ఫౌండేషన్ వేసింది ఎవరు? పోలవరం ప్రాజెక్టును నేనే 72 శాతం పూర్తి చేశాను. ఈ ఐదేళ్లలో పోలవరం మిగతా పనులు ఏమాత్రం చేయలేదు. యువత కంటే నా ఆలోచనలు 20 ఏళ్లు ముందుంటాయి. ఆనాడు నేను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్ వన్‌గా ఉంది. తెదేపా అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తా. తెదేపా గెలిస్తే.. పెదకూరపాడులో ఐటీపార్కు ఏర్పాటుచేస్తా అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే ఎన్డీయేను గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సంపద సృష్టించి అందరికీ పంచే పార్టీ తెదేపా. కొరియా నుంచి ఏపీకి కియా సంస్థ తీసుకొచ్చా. అమరరాజా కంపెనీని వేధిస్తే అది తెలంగాణకు వెళ్లిపోయింది. తెదేపా అమలుచేసే సూపర్ సిక్స్‌తో మీ జీవితాలు మారతాయి. తల్లికి వందనం కింద మహిళలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. కుటుంబంలో ఎంతమంది ఉన్నా.. అందరికీ ఈ పథకం వర్తింపజేస్తాం. పేదలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పిస్తాం. ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా మంచినీరు సరఫరా చేస్తాం. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 తీసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీలో జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు. ఇంతమంది సచివాలయ ఉద్యోగులు పింఛన్లు ఇవ్వలేరా?ఎన్డీయే గెలిస్తే.. రూ.4వేల పింఛన్ ఇస్తాం అని చంద్రబాబు అన్నారు. తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కలిసి కొత్త నాటకం ఆడుతున్నాయి. కుమారుడికి ఏపీ, కుమార్తెకు తెలంగాణ రాసిచ్చానని ఒక తల్లి చెప్పారు. ఆ తల్లి తన ఇద్దరు పిల్లలకే న్యాయం చేయలేదు. రాష్ట్రానికి ఏం చేస్తారు. పిల్ల కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీల్చాలని తల్లి కాంగ్రెస్ నాటకం ఆడుతోంది. ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఇంట్లో తేల్చుకోవాలి. ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని వాళ్లు నాటకం ఆడుతున్నారని చంద్రబాబు అన్నారు. ఇది గమనించాలని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. యువకుడైన రాయలు ఎంతో చురుకైన వ్యక్తని అన్నారు.

## జనజాతర వేదికగా హామీలు

(మొదటిపేజీ తరువాయి)

రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ.. తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని.. ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణలో 30వేల ఉద్యోగాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరికొన్ని ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయబోతు న్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటలే తమ మేనిఫెస్టోలో ఉన్నాయని.. తామిస్తున్న ఐదు గ్యారెంటీలు తమ మేనిఫెస్టోకి ఆత్మలాంటివని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తామని.. అన్ని రంగాల్లోని నిరుద్యోగులకు సంవత్సరానికి రూ.1 లక్ష చొప్పున స్టైఫండ్‌తో ట్రైనింగ్ ఇప్పిస్తామని మాటిచ్చారు. ఉద్యోగాలు చేసే మహిళలు.. ఆఫీసులో, ఇంట్లో కలిపి రెండు ఉద్యోగాలు చేస్తున్నారని ప్రశంసించారు. సంవత్సరానికి ప్రతి పేద మహిళకు రూ.1 లక్ష ఇస్తామని, ఆ డబ్బులను నేరుగా బ్యాంకుల్లో వేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో తరహాలోనే దేశంలోనూ కులగణన చేస్తామని, కులగణన చేస్తే అన్ని విషయాలు బయటపడతాయని వెల్లడించారు. దేశంలో ప్రతిరోజూ 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సుల మేరకు.. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని మాటిచ్చారు. అలాగే.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కార్మికులకు కనీసం వేతనం రోజుకి రూ.400 అందిస్తామని చెప్పారు.

భారత్‌లోనే ప్రముఖ కంపెనీ ఓనర్లలో ఒక్కరు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లేరని.. అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యం ఉండాల్సినంత లేదని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో కూడా సర్వే చేసి.. భారత్‌లోని ధనం ఎవరి దగ్గర ఉందో బయటపెడతామని అన్నారు. ప్రజల హక్కులను ప్రజలకు తప్పకుండా అందించి తీరుతామని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. తెలంగాణతో తనకున్నది రాజకీయ సంబంధం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు.

## పేదలకు అండగా వైసిపి

**పశ్చిమ గోదావరి, ఎప్రిల్ 6(ఆంధ్రపత్రిక):** టీడీపీ అధినేత చంద్రబాబు ఎస్టేట్‌కు జనరల్ మేనేజర్‌గా పవన్ కల్యాణ్ ఉన్నాడని ఎద్దేవా చేశారు కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం. 2024 ఎన్నికల్లో జనసేన పార్టీని ప్యాకప్ చేసి పంపాలని కోరారు. ఇదే సమయంలో నారా లోకేష్ ఎవరి కోసం యువగళం పాదయాత్ర చేశారని ముద్రగడ ప్రశ్నించారు. కాగా, మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు ఆధ్వర్యంలో తణుకులో కాపు నేతల ఆత్మీయ సమ్మేళనంలో ముద్రగడ పద్మనాభం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ..'ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని పేదలకు అండగా ఉన్నారు. పేదలు ఐదు వేళ్లతో అన్నం తినే పరిస్థితి గతంలో ఎవరూ చేయలేదు. సీఎం జగన్ పాలనపై నేను ప్రశ్నించలేదంటున్న పవన్.. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఎక్కడ దాక్కున్నావు?. పవన్ పేకాట క్లబ్‌లు నడిపే వారితో నన్ను తిట్టిస్తున్నాడు. సోషల్ మీడియాలో చెత్త మెసేజ్‌లు పెడుతూ నన్ను అవమానిస్తున్నారు. కాపు రిజర్వేషన్లు కేంద్రం పరిధిలో ఉందని సీఎం జగన్ నాడే చెప్పారు. పిఠాపురంలో తనను ఓడించేందుకు కోట్లు ఖర్చు చేస్తున్నారని పవన్ అంటున్నారు. మళ్లీ ఆయనే రెండు లక్షల మెజార్టీ వస్తుందంటూ ప్రచారం చేసుకుంటున్నారు. 20 సీట్లకే పవన్ ముఖ్యమంత్రి అవుతారంట. చంద్రబాబు.. లోకేష్‌ను ముఖ్యమంత్రిని చేయాలని చూస్తాడు కానీ.. పవన్‌ను ఎందుకు సీఎంను చేయాలనుకుంటాడు. ఆ 20 సీట్లు కూడా త్యాగం చేసి జనసేనను క్లోజ్ చేస్తే ఆయన త్యాగశీలిగా మిగిలిపోతాడు. సినిమా షూటింగ్స్ చేసుకునే వారిని ఎమ్మెల్యే చేయాలని అంటున్నాడు. ప్రజల్లో ఉండే వారిని మాత్రమే గెలిపించండి. కూటమి అధికారంలోకి వస్తే సీఎం జగన్ పథకాలను అమలు చేస్తామంటున్నారు. దానికి మీకు అధికారం కావాలా?. నాణ్యమైన విద్య, వైద్యం, వస్తువులు అందిస్తామని అంటారు కానీ.. ఎవరైనా స్వచ్ఛమైన లిక్కర్ ఇస్తామని అంటారా?. పేదల పెన్నిధి సీఎం జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి' అని పిలుపునిచ్చారు.

## రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగుల బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సకాలంలో జీతాలు చెల్లించారని గుర్తు చేశారు. మంగళగిరిని అభివృద్ధి చేయాలంటే వచ్చే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 2019లో ఎక్కడైతే అభివృద్ధి ఆగిపోయిందో.. అక్కడి నుంచి తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

## ప్రజలు ఆశించిన అభివృద్ధి జరగలేదు

రాజమండ్రి,ఎప్రిల్ 6(ఆంధ్రపత్రిక): రాజమండ్రిలో ప్రజలు ఆశించిన అభివృద్ధి జరగలేదని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. రాజమండ్రిలో భాజపా పార్లమెంటరీ కార్యాలయాన్ని పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్ఛార్జ్ సిద్ధార్థనాథ్ సింగ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇళ్ల స్థలాల పేరుతో వైకాపా ప్రజాప్రతినిధులు వందల కోట్లు దోచేశారని విమర్శించారు.

## భానుడి భగభగలు

**ఆంధ్రప్రదేశ్,ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఈ క్రమం లో ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కొన్ని సూచనలు చేసింది. ఐఎండి సూచనల ప్రకారం నేడు 179 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 209 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. రేపు 44 మండలాల్లో తీవ్ర, 193 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఈరోజు 179 మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. శ్రీకాకుళం 26, విజయనగరం25, పార్వతీపురం మన్యం 15, అల్లూరిసీతారామరాజు 9, విశాఖపట్నంలో 3, అనకాపల్లి 16, కాకినాడ13, కోనసీమ7, తూర్పు గోదావరి 16, ఏలూరు 4, కృష్ణా 4, ఎన్టీఆర్ 6, గుంటూరు14, పల్నాడు 17, బాపట్ల1, ప్రకాశం2, తిరుపతిలోని ఒక మండలంలో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. రాబోవు నాలుగు రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ రోజు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 45°C-46°Cల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, SPSR నెల్లూరు, నంద్యాల, వైయస్సార్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 43°C-44°Cల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. కోనసీమ, పశ్చిమ గోదావరి, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, చిత్తూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో 41° C-42°C ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

## షర్మిల ఓ పెయిడ్ ఆర్టిస్ట్

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిస్తున్నారు. ఈ అంశంపై సజ్జల రామకృష్ణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. షర్మిల ఇవ్వాల్సిన సంజాయిషీలు చాలా ఉన్నాయన్నారు. తెలంగాణ నుంచి హఠాత్తుగా షర్మిల ఎందుకు మాయం అయ్యారని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఏపీ వచ్చి కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారని.. వాటిని ఎవరిచ్చారన్నారు. షర్మిల కాంగ్రెస్ బాధ్యతలు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో కొట్లాడుతానని తెలంగాణలో పార్టీ పెట్టారని.. .ఇప్పుడు పెయిడ్ ఆర్టిస్ట్‌లాగా మాట్లాడుతున్నారని మండపడ్డారు. వివేకా హత్య కేసు గురించి నాలుగేళ్లుగా మాట్లాడని ఆమె.. ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారన్నారు. మరో నెలలో ప్రజాకోర్టులో ఇదంతా తేలుతుందన్నారు. మీడియా సమావేశంలో చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. జనసేన, బీజేపీలో ఉన్నవాళ్లకు నిరాశే కలిగిందని.. చంద్రబాబు ఎవరికి అనుకుంటే వాళ్లకు సీట్లు ఇచ్చేలా చేశారన్నారు. తన మనుషులకే టికెట్లు ఇప్పించుకున్నారు. బీజేపీలో కూడా బాబు చెప్పినట్లే సీట్లు ఖరారు అయ్యాయన్నారు. అయినా 2019 ఎన్నికలంటే టీడీపీ ఘోరంగా ఓడిపోబోతోందన్నారు. 2019లో అధికారంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబు తీరు ఎలా ఉందో అందరికీ తెలుసు. ఆయన పాలనను ప్రజలు మరిచిపోలేదు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీఈవో మీదకు దూకుడుగా వెళ్లారు. దబాయించి మాట్లాడారన్నారు. చంద్రబాబు కక్షతో వలంటీర్ వ్యవస్థపై విష ప్రచారం చేసింది. ఇప్పుడు ఎన్నికల ముందు ఆ వ్యవస్థను దూరం చేసింది. తన ఏజెంట్ నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించారు.వృద్ధులకు, దివ్యాంగులకు ఫించన్లు, పథకాలు అందకుండా కుట్ర చేస్తోంది. వలంటీర్ వ్యవస్థ వల్ల రెండ్రోజుల్లో ఫించన్ల పంపిణీ పూర్తయ్యేది. కానీ, ఇప్పుడది ఆలస్యం అయ్యింది. దీంతో పెన్షనర్లలోనూ ఆందోళన వ్యక్తం అయ్యింది. దురదృష్టవశాత్తూ.. ఎండలకు తాళలేక కొందరు చనిపోయారు. అధికారులపైనా చంద్రబాబు అండ్ కో ఫిర్యాదు చేశారు. చంద్రబాబు రాక్షస మనస్తతత్వం ఏ నాయకుడిలో కనిపించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ వ్యవస్థ పారదర్శకంగా పని చేస్తోంది. కోవిడ్ సమయంలోనూ సీఎం జగన్ ఒక్క పథకం కూడా ఆపకుండా అందించారన్నారు. ఇకపోతే చంద్రబాబు తన కూటమిలోని వాళ్లనే చిన్న చూపు చూస్తున్నారని.. ఆయన వల్లే బీజేపీ, జనసేనకు అసలు ఉనికే లేకుండా పోయిందని రామకృష్ణారెడ్డి అన్నారు.



# భవానీపురంలో కేశినేని చిన్ని, సుజనా చౌదరి పర్యటన



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 6, (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ నియోజకవర్గంలోని భవానీపురం ప్రాంతంలో శనివారం తెలుగుదేశం విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని), బిజెపి పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి వై.సుజనా చౌదరి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతు విజయవాడ నగరాభివృద్ధికి అవసరమైనరీతిలో కృషిచేస్తామని చెప్పారు. సుజనాచౌదరి మాట్లాడుతు ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్నితో కలసి తాను విజయవాడ నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధిచేస్తామని చెప్పారు. ఢిల్లీలో అవసరమైనవారిని కలసి నగరాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయసహకారాలు అందచేస్తానని అన్నారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని చక్కగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా,సాదరబోయిన ఏడుకొండలు, కామా దేవరాజు, రాజు సోలంకి,పత్తి నాగేశ్వరరావు, చిన్న సుబ్బయ్య, యేదుపాటి రామయ్య, పేరాబత్తుల రమణ,నాగోతి రామారావు, బూదాల నందకుమారి, పేరం సత్యనారాయణ, వల్లభనేని ప్రసన్నలక్ష్మి, ముదిగొండ శివ , బిజెపి నాయకులు అడ్డూరి శ్రీరామ్, బి.శివకుమార్ పట్నాయక్, అవ్వారు బుల్లబ్బాయి, భోగవల్లి శ్రీధర్,పొట్టి శ్రీహరి,పలువురు జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులను పూలమాలతో అభిమానులు సత్కరించారు.

# చిన్నశేష వాహనంపై కటాక్షించిన శ్రీరామచంద్రమూర్తి



**తిరుమల, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం 8 గంటలకు చిన్నశేష వాహనంపై శ్రీ రామచంద్రమూర్తి భక్తులను కటాక్షించారు. గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కైవల్య జ్ఞాన ప్రాప్తిలో కుండలినీశక్తి జాగృతం అత్యంత ఉత్కృష్ఠమైనది. ఈ కుండలినీశక్తి సాధారణంగా సర్పరూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన



కుండలినీశక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం. అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు కల్యాణ మండపంలో శ్రీసీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఇఓ నాగరత్న, ఏఈఓ పార్థసారధి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టర్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే వ్యక్తి గత దోషణ





## పటమటలంక 9వ డివిజన్‌లో ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ ఎన్నికల ప్రచారం కార్యక్రమం

**విజయవాడ, ఏప్రిల్ 6, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ తూర్పు నియోజకవర్గం, 9వ డివిజన్ పరిధిలో వల్లూరి ఈశ్వర్ ప్రసాద్, గద్దె కళ్యాణ్ రాం గార్ల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో గడప గడపకు తిరిగి సీఎం జగన్ మోహన్ రెడ్డి గారి సంక్షేమ పథకాలను వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేశినేని నాని, దేవినేని అవినాష్ లకు డివిజన్ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ నియోజకవర్గంలో దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కారం చూపిన దేవినేని అవినాష్ స్క్రూ బ్రిడ్జి అండర్ పాస్ నిర్మాణానికి స్థానిక నాయకులు చేసిన కృషి అభినందనీయం జగన్ అందించే పథకాలు మాకు అందాయి అని ప్రతీ గడపలో చెబుతున్నారు. నేదురుమల్లి నీ, ఎన్టీఆర్ నీ వెన్ను పోటు పొడిచింది చంద్రబాబు కాదా! చంద్రబాబు శిష్యులు కాబట్టే మంచి చేసే జగన్ ప్రభుత్వం పై కుక్కల లాగా వాగుతున్నారు. మేము మాటల వ్యక్తులం కాదు – చేతల ప్రభుత్వంలో వున్నాము. టీడీపీ చిల్లర నేతల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన పని లేదు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ గాలి వీస్తోంది. స్క్రూ బ్రిడ్జ్ అండర్ పాస్ పనులు ఎలా పూర్తి చేస్తారో అని ఎల్లో మీడియా లో విమర్శించారు. అండర్ పాస్ పనులను త్వరితగిన పూర్తి చేస్తున్నాం. నిస్సిగ్గుగా టీడీపీ నేతలు జగన్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. రిటైనింగ్ వాల్ టిడిపి నిర్మిస్తే వరదలు ఏందుకు వచ్చాయో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పాలి. ఓటమి భయంతోనే వ్యక్తి గత రోషణకు చేస్తున్న టీడీపీ నేతలు ప్రజలు అందరూ వైఎస్ఆర్సీపీ కి అండగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఇంచార్జు, వివిధ హోదాల్లో వైయస్సార్సీపీ కోసం కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# భక్తిపారవశ్యం అయోధ్యకాండ అఖండ పారాయణం



**తిరుమల, ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** లోక కల్యాణార్థం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై శనివారం ఉదయం జరిగిన 9వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేసింది. అయోధ్యకాండలోని 31 నుండి 34వ సర్గ వరకు మొత్తం నాలుగు సర్గల్లో 172 శ్లోకాలు, యోగవాశిష్టం మరియు ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 197 శ్లోకాలను పారాయణం చేశారు. ధర్మగిరి వేద పాఠశాల పండితులు డా. కె.రామానుజాచార్యులు, శ్రీ అనంత, డా.మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్ర పండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు శ్రీమతి వందన బృందం "రామ భద్ర రారా.రామచంద్ర రారా. " అనే కీర్తనను కార్యక్రమ ప్రారంభంలో, "రామ రామ రఘురామ" అనే సంకీర్తనను చివరిలో రసరమ్యంగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు,పండితులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.









# రాష్ట్రం అభివృద్ధి కోసమే!

పెదకూరపాడులో చంద్రబాబు హైలైట్స్





aPrinted and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com